నూతన టీఎన్జీఓఅధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ-నల్గొండటౌన్



నూతనంగా ఎన్నికైన నల్లగొండ జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడిని తెలంగాణ మాదిగ విద్యార్థి రాష్ట్ర సమాఖ్య కార్యదర్శి, కాంగ్రెస్ యువజన నాయకులు పరంగి సురేష్ డి సి ఎం ఎస్ కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి అందాల్సిన అన్ని రకాల అంశాలపై దృష్టి సారించి, సాధించడంతోపాటు ఉద్యోగుల భద్రత, సంక్షేమం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.ఆయన్ను కలిసిన వారిలో రాష్ట్ర నాయకులు పరంగి సురేష్, జిల్లా నాయకులు ముదిగొండ్ల అశోక్ ఉన్నారు.

ఘనంగా అంతర్జాతీయ కవలల దినోత్సవం

నవతెలంగాణ-నల్లగొండటౌన్

నల్లగొండ పట్టణంలోని యాటకన్నారెడ్డి కాలనీలోని న్యూస్ పాఠశాలలో గురువారం అంతర్జాతీయ కవలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల చైర్మెన్‌గంట్ల అనంతరెడ్డి కేక్ కట్ చేసి కవలల విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవలలు రెండు రకాలుగా ఉంటారని, ఇద్దరూ ఒకే విధంగా, ఇద్దరు వేర్వేరుగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ గంట్ల పద్మ, ప్రిన్సిపాల్ అలుగుబెల్లి తిరుమల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ అలుగుబెల్లి స్పందన, పర్వతరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, లక్ష్మణ్, ఫాతిమా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చలకుర్తి పంటపొలాలలో కుక్కల దాడిలో జింక మృతి

- జంతు సంరక్షణలో అటవీ అధికారుల నిర్లక్ష్యమే కారణమా..?

నవతెలంగాణ-నాగార్జునసాగర్



కుక్కల దాడిలో ఏకో ఫారెస్టులోని జింకలు వరుసగా మృతి చెందుతున్న సంఘటనలు వరుసగా చోటుచేసుకుంటున్నాయి. గత 8వ తేదీన కుక్కల దాడిలో జింక మృతి చెందగా తాజాగా తిరుమలయగట్టు సమీపంలోని కుంకుడు చెట్టుతండా వద్ద కుక్కల దాడిలో జింక మృతి చెందిన విషయం విధితమే.నాగార్జునసాగర్ అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో తిరుమలయ గట్టు సమీపంలో ఉన్న కుంకుడు చెట్టు తండా వద్ద తిరుమలయ గట్టు సమీపంలో రహదారి వెంబడి ఉన్న వ్యవసాయ క్షేత్రంలో రాగా విధి కుక్కలు వెంటపడి జింకను హత మార్చిన వైనం గతంలో జరిగాయి.స్థానిక ప్రజలు గమనించి కుక్కలను తరిమికొట్టారు.అప్పటికే జింక మృతి చెందింది. స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా ఘటన స్థలానికి చేరుకున్న అటవీశాఖ అధికారులు జింకను పరిశీలించి మృతి చెందినట్లు ధృవీకరించారు.అనంతరం పశువైద్యాధికారి సమక్షంలో పంచనామా నిర్వహించి ఉన్నతాధికారుల ఖననం చేయాలని ఆదేశించటంతో కింది స్థాయి సిబ్బంది ఏర్పాట్లు చేశారు.జింకలు వరుసగా మృత్యువాత పడుతున్నా.. వాటి సంరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని జంతు, ప్రకృతి ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటనలు జరిగి 14 రోజులకే మళ్లీ గురువారం నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో ఏకో ఫారెస్ట్ రేంజ్ లో ఉన్న జింకలు బయటకు వచ్చి చలకుర్తి వ్యవసాయ పొలాల జింక సంచరిస్తుండడంతో వీధి కుక్కల దాడి చేసి జింకను చంపి వేశాయి. అక్కడి రైతులు సూచి అటవీ శాఖ అధికారుకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న అధికారులు జింకను వైద్య పరీక్షల నిమిత్తం తరలించారు.ఇటీవల ఇలాంటి సంఘటన జరుగడం మూడవసారి సారి కావడం విశేషం.ఈ ఏకోపార్క్ జోన్‌లోంచి 18 జింకలను విడిచిపెట్టగా మూడు వైపులనే ఫినిషింగ్ ఉండడంతో జింకలు బయటికి వచ్చి మృత్యువాత పడుతున్నాయి.రూ.కోట్లల్లో ఖర్చుపెట్టినప్పటికీ అందులో సరైన వసతులు లేక వణ్యప్రాణులు అటవీ ప్రాంతం నుంచి బయటికి వచ్చి మృత్యువాత పడటం సహజమైపోయింది.వాటికి ఆహారం ,తాగునీటి అవసరాలు తీర్చడంలో అటవీశాఖ అధికారులు విఫలమయ్యారని స్థానికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పోలీసుల పాశవిక దాడులు ఖండించాలి

- 23న బ్లాక్ డే

నవతెలంగాణ-నల్లగొండటౌన్



కనీసమద్దతు ధర చట్టం కోసం ఆందోళన చేస్తున్న రైతులపై హర్యానా పోలీసుల దాడిలో శుభకరణ్ సింగ్ అనే రైతు మరణం బీజేపీ బాధ్యత వహించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రైతులపై పోలీసుల దాడిని ప్రజాస్వామ్యవాదులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించలేని కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం దాడి చేసి రైతులను చంపడం దుర్మార్గ చర్య అని అన్నారు. ఫిబ్రవరి 21న చలోఢిల్లీ కార్యక్రమం చేపట్టిన రైతాంగంపై పంజాబ్, హర్యానా సరిహద్దుఖీ నౌరి వద్ద రైతాంగంపై పోలీసు యంత్రాంగం జరిపిన పాశావిక దాడులలో మరణించిన శుభకరణ్‌సింగ్ కుటుంబానికి సంతానం సంతాపాన్ని తెలియ జేస్తున్నామని పేర్కొన్నారు .రైతాంగానికి మద్దతుగా కార్మిక వర్గం కార్మిక కర్షక మైత్రితో కేంద్ర ప్రభుత్వం రైతులపై జరిపిన కాల్పులను నిరసిస్తూ ఫిబ్రవరి 23 బ్లాక్‌డే నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపాలని నిర్ణయించడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా కార్మికులకు నిరసనలు తెలియజేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.

జీవీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా సినిమా ప్రదర్శన

నవతెలంగాణ-నల్లగొండటౌన్



పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులను మోటివేట్ చేయడానికి గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ 12th ఫైల్ సినిమాను థియేటర్లలో ఫ్రీగా ప్రదర్శించారు. మనోజ్‌కుమార్ శర్మ అనే ఐపీఎస్ ఆఫీసర్ రియల్‌స్టోరీతో రూపొందిన 12th ఫైల్ చిత్రాన్ని గురువారం నల్గొండ పట్టణంలోని నాలుగు థియేటర్లలో రెండుషోలను విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా చూపించారు.ఎన్జీ కాలేజీ, ఉమెన్స్ కాలేజీలకు చెందిన దాదాపు 2500మంది స్టూడెంట్స్ ఈ సినిమాను చూశారు.విద్యార్థులతో కలిసి సినిమా వీక్షించిన గుత్తా అమిత్‌రెడ్డి మాట్లాడుతూ చిత్రం ఇన్‌స్పైరింగ్ జర్నీ అని అన్నారు.స్టూడెంట్స్, ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేరయ్యే వారికి బాగా కనెక్ట్ అవుతుందన్నారు.విద్యార్థుల్లో ఇన్సిపిరేషన్ నింపేందుకు ఈ చిత్రాన్ని ఉచితంగా చూపించినట్టు చెప్పారు. సినిమా చూసిన విద్యార్థులు ఏమోషనల్ అయ్యారు.ఇన్సిపిరేషన్ తీసుకొచ్చే ఈ సినిమాను తమకు చూపించిన గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ గుత్తా అమిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

న్యూ విజన్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నకిరేకల్



శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మ్యాథ్స్ అండ్ సైన్స్ ఒలంపి యాడులో న్యూ విజన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్‌కు మార్ తెలిపారు. పాఠశాలకు చెందిన టి.దీక్షిత రాష్ట్రస్థాయిలో ఒకటవ ర్యాంకు, ఎస్.కె రేహాన్, ఎన్ హర్ష శ్రీ, ఏ కృత్విక, సిహెచ్ రుద్రవీణ, తేజస్విని, పి స్నిగ్ధ, ఎం.సాద్విక్, జి.వేదితారెడ్డి, ఎం అశ్విత, ఎస్. క్రేజీ ప్రియంకద, కె.అక్షితరెడ్డి వివిధ తరగతులలో జిల్లా ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించారని వివరించారు.ర్యాంకులు సాధించిన విద్యార్థులను రవీంద్రభారతిలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ సన్మానించారని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-నకిరేకల్



పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో హర్యానాకు చెందిన పోలీసులు జరిపిన కాల్పులను నిరసిస్తూ అఖిలభారత రైతుకూలీ సంఘం, ఎస్‌కేఎం ఆధ్వర్యంలో గురువారం నకిరేకల్ పట్టణంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు మామిడోసు వెంకటేశ్వర్లు, పసుపులేటి సోమయ్య ,చెరుకు సైదులు, పిట్టలఅనిల్, బండారి మురళి,అంబటి నవీన్ పాల్గొన్నారు.

చిట్యాలకు చేరుకున్న విజయ సంకల్ప యాత్ర

నవతెలంగాణ-చిట్యాలటౌన్



భారతీయ జనతా పార్టీ చేపట్టిన విజయ సంకల్పయాత్రలో భాగంగా గురువారం చిట్యాల పట్టణానికి విచ్చేసిన యాత్రకు స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు .ఈ సందర్భంగా జరిగిన సభకు బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణారెడ్డి ప్రసంగించారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి గడ్డ మీద కాషాయ జెండా ఎగరవేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంగిడి మనోహర్‌రెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి, భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్యగౌడ్, మాజీ మంత్రి కృష్ణయాదవ్ , నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైలనర్సింహ, మండల అధ్యక్షులు పొట్లపల్లి నర్సింహ, కోడెల శ్రీను, ప్రధానకార్యదర్శి గంజి గోవర్ధనలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

నవతెలంగాణ-నకిరేకల్



విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆకాంక్షించారు.గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సర విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పూజర్ల శంభయ్య, స్థానిక కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ గ్రామీణశిబిరాలతో యువత హృదయాలపై ముద్ర

- ఆచార్య కొప్పుల అంజిరెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఎన్ఎస్ఎస్ గ్రామీణ శిబిరాలు యువతి యువకుల హృదయాలపై బలమైన ముద్ర. వేస్తాయని ఎంజీ యూనివర్సిటీఆచార్య కొప్పుల అంజిరెడ్డి. పేర్కొన్నారు. జాతీయ సేవా పథకం ఆర్ట్స్ కళాశాల ఒకటవ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన శీతాకాల శిబిరం ముగింపు సమావేశం చెరువుగట్టు ప్రాథమిక పాఠశాలలో గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎన్ఎస్ఎస్ ఆర్ట్స్ కళాశాల చైర్మెన్, ప్రిన్సిపాల్ కె.అరుణప్రియ, ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ జీవన విధానాలను స్థితిగతులను అధ్యయనం చేయడానికి చక్కని అవకాశం ఈశిబిరమన్నారు.పాఠశాల కేంద్రంగా సాగిన అనేక కార్యక్రమాలు భావి పౌరులపై బలమైన ప్రభావం చూపుతోందన్నారు.ఈ శిబిరాలు యువతి యువకుల మనోఫలకంపై మానవాంశ నిండిన బలమైనముద్రను వైఖరుల్లో మార్పుకు దీర్ఘకాలిక ప్రభావాలకు పునాది అవుతుందన్నారు.పాఠశాల విద్యార్థుల్లో అనంతమైన శక్తిసామర్థ్యాలు దాగి ఉంటాయన్నారు.వాటిని వెలికి తీసి ఉత్సాహపరిచి వారిని కార్యోన్ముఖులను చేయడం ద్వారా భావి భారత పౌరులను తీర్చిదిద్దవచ్చునన్నారు.అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వారి యొక్క అనుభవాలను ఈ సందర్భంగా పంచుకున్నారు.వారం రోజులపాటు సాగిన కార్యక్రమంలో పుణ్యక్షేత్రమైన చెర్వుగట్టులో బ్రహ్మోత్సవాల సందర్భంగా అశేషమైన ప్రజానికా నిర్వహణలో పోలీసు వారితో పాటు, ఇతర సంఘాలతో పనిచేయడం మరువలేని అనుభూతి అని విద్యార్థులు పంచుకున్నారు. అనంతరం వారు పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రామకృష్ణ, పీఓ డా ఒగ్గుసైదులు, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్‌ఎస్ దొందు దొందే

- టీఆర్ఎస్ రద్దయిన నోటు లాంటిది
- కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్



ఓడిపోయిన బీఆర్ఎస్, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీల పాలనలో ఏమీ తేడా లేదని దొందుదొందేనని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఆరోపించారు. గురువారం నకిరేకల్ పట్టణానికి విజయ సంకల్పయాత్ర చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరు పార్టీలు రొచ్చు డైలాగులతో కాలయాపన చేస్తున్నాయే తప్ప ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదన్నారు.ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తేనే హామీలు నెరవేరుస్తామని స్వయానా ముఖ్యమంత్రి రేవంత రెడ్డి ప్రకటించడం ఆ పార్టీకి అధికారంపై ఉన్న మమకారమే కారణమన్నారు.ఇరు పార్టీల కార్యకర్తలు కిందిస్థాయిలో కొట్లాడుకుంటుంటే పైస్థాయిలో మిత్రులుగా కలిసిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాత ప్రభుత్వం చేసిన తప్పులపై శ్వేతపత్రం విడుదల చేస్తున్న తప్ప ప్రస్తుతం చేయాల్సిన పనులపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించడం లేదన్నారు.తెలంగాణలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో 12 సీట్లకు పైబడి గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.అంతకుముందు లక్ష్మీసుజాత ఫంక్షన్‌హాల్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మైలనర్సింహ, నాయకులు మండల వెంకన్న, యానాలశ్రీనివాసరెడ్డి, గుడుగుంట్ల సాయన్న, పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

రైస్ మిల్లులో కార్మికుడు మృతి

నవతెలంగాణ-వేములపల్లి



రైస్ మిల్లులో కార్మికుడు మృతి చెందిన ఘటన గురువారం మండలంలోని శెట్టిపాల సమీపంలో సంతోష్ రైస్ ఇండస్ట్రీలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వేములపల్లి గ్రామానికి చెందిన మిర్యాల రంగయ్య(60) గత కొన్ని సంవత్సరాలుగా సంతోష్ రైస్ ఇండస్ట్రీలో పనిచేస్తున్నాడు. రోజువారి లాగానే మిల్లులోని వెలివేటర్‌లో శుభ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తు పైనుండి కింద పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు యాజమాన్యాన్ని కోరారు.

కొరివి శివరాం జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ యువజన నాయకులు, మండలపరిధిలోని ఏపీ లింగోటం గ్రామానికి చెందిన కొరివి శివరాం (శివుడు) జన్మదినం సందర్భంగా గురువారం నార్కట్‌పల్లి పట్టణంలో ఎమ్మెల్యే వేముల వీరేశం కేకట్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సట్టు సత్తయ్య, వడ్డె భూపాల్‌రెడ్డి, సిద్ధగోని స్వామి,దొండ రమేష్, ఉయ్యాల శ్రావణ్ పాల్గొన్నారు.

ఆరెకటిక సంఘం అధ్యక్షుడిగా డబ్బికార్ రఘునాథ్

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఆరెకటిక సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం సంఘం భవనంలో ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన డబ్బికార్ రఘునాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షుడిగా మొండి కార్ బాలాజీ, సహాయ ఉపాధ్యక్షుడిగా చిలుకూరి భాను ప్రకాష్ కార్యదర్శిగా అండే కార్ గణేష్ సహాయ కార్యదర్శిగా టింగ్రి కార్‌రాజు, అందేకార్ రమేష్, కోశాధికారిగా చిలుకూరి ప్రభాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు అధ్యక్షుడిగా ఎన్నికైన రఘునాథ్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. ఆరెకటిక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం తమ వంతు పోరాటాలు నిర్వహిస్తానన్నారు. తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపీ ఎన్నికల్లో ఎన్‌ఎస్‌యూఐ కీలకపాత్ర పోషించాలి

- ఎన్‌ఎస్‌యూఐ రాష్ట ఉపాధ్యక్షులు హరిప్రసాద్

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లలో ఎన్ఎస్‌యుఐ విద్యార్థి నాయకులు కీలక పాత్ర పోషించాలని ఎన్ఎస్ యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిప్రసాద్ కోరారు. గురువారం ఆ సంఘం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న రెండు ఎంపీ స్థానాలు భారీ మెజార్టీతో గెలిపించేలా పనిచేయాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఏవిధంగా పని చేసినారు అదేవిధంగా కష్టపడి పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేసి నల్గొండ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు కోసం కృషిచేసి మోడీ పరిపాలన తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ నెల చివరిలో రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీగా ఎన్నికైన బలమూరి వెంకట్ జిల్లా పర్యటన ఉందని పార్లమెంటు వారిగా సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొలిశెట్టి సాయి చరణ్, అడవిదేవులపల్లి మండల అధ్యక్షులు హనుమయ్య, సతీష్, రాము, పవన్, రమేష్, కాంగ్రెస్ నాయకులు బొంగరాల కిరణ్, పాల్గొన్నారు.

విద్యాశాఖలో సీఆర్పీల పాత్ర కీలకం

- డీఈఓ భిక్షపతి

నవతెలంగాణ-శాలిగౌరారం



విద్యాశాఖలో సీఆర్పీల పాత్ర కీలకమని జిల్లా విద్యాశాఖ అధికారి బి. భిక్షపతి అన్నారు. విద్యాశాఖ అమలు చేసే ప్రతి కార్యక్రమాన్ని క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ (CRP)లు ఎంతో భాద్యత తో కృషి చేస్తున్నారని నల్గొండ జిల్లా విద్యా శాఖ అధికారి బొల్లారం బిక్షపతి అన్నారు.మండలకేంద్రంలో సీఆర్పీ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర డైరీని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.విద్యాశాఖ అమలు చేసే ప్రతి కార్యక్రమంలో సీఆర్పీలల పాత్ర చాలా కీలకమన్నారు. బడిబయటి పిల్లలను బడిలో చేర్పించడం, క్షేత్రస్థాయి పాఠశాలల్లో పర్యవేక్షణ, పుస్తకాల పంపిణీ, మధ్యాహ్న భోజన అమలు, కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహణకు సహకరించడం లాంటి ఎన్నో పనులు చేస్తునన్నారు.ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి రామచంద్రనాయక్,సీఆర్‌పీటీఎస్ రాష్ట్ర కోశాధికారి కంచర్ల మహేందర్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొలుగూరి కృష్ణ, చందపాక నాగరాజు, జిల్లా కోశాధికారిబొమ్మరగోనిసైదులు, జిల్లా గౌరవఅధ్యక్షులు కునుకుంట్ల కొండయ్య మాజీ అధ్యక్షులు యర్రమల్ల నాగయ్య, సలహాదారులు హసన్, సత్యనారాయణ, వెంకటకృష్ణ, ఉపాధ్యక్షులు వేముల నాగయ్య, శ్రీనివాస్, స్వామి,గోవింద్ పాల్గొన్నారు.

బీఎస్పీ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పెద్దవూర



సాగర్ నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీ పెద్దవూర మండల నూతన కమిటీని గురువారం సాగర్ నియోజకవర్గబీ ఎస్‌పి అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నూతన కమిటీని ఎంపిక చేశారు.అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి కొండ లలిత మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బహుజన్ సమాజ్ పార్టీని సాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో నూతన కమిటీ లను ఏర్పాటు చేసి నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. మండల అధ్యక్షుడుగా తుడుం రవీందర్, మండల ఉపాధ్యక్షుడుగా తరి రవి కుమార్‌ని ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ సాగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బత్తుల ప్రసాద్ , నియోజకవర్గ సహాయ కార్యదర్శి కుక్కముడి ముత్యాలు , సత్యానారాయణ , రమేష్ , సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఏటీఎంను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-దామరచర్ల

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన హిటాచి ఏటీఎంను శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బంటు కిరణ్, సోము సైదిరెడ్డి, మాజీ సర్పంచ్ బైరం నరసయ్య, సొసైటీ మాజీ చైర్మన్ పడిగేపాటి కోటి రెడ్డి, నాయకులు ఓర్సు వెంకటేశ్వర్లు, మోహన్ రెడ్డి , శ్రీను శంకర్రావు, లక్ష్మణ్, జాకీర్, గోపాల్, సైదారావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

ప్రత్యేక పూజలు..

మండలంలోని వాడపల్లి క్రిష్ణానది తీరంలోగల శ్రీ మీనాక్షీ అగస్థేశ్వర స్వామివారి ఆలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి ఏర్పాట్ల గూర్చి ఆలయ కమిటీ వారు, గ్రామ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. మహాశివరాత్రి వేడుకలకు విచ్చేయు భక్తులకు పార్కింగ్, స్నానాలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సమ్మక్క సారక్క జాతరలో నేడు అన్నదానం

నవతెలంగాణ-పెద్దవూర



నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం పొట్టిచెలిమ వద్ద చిన్నమే దారంగా పేరు పొందిన సమ్మక్క సారక్క ఆలయ ప్రాంగణంలో నేడు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆలయ ట్రష్టు ధర్మకర్త గుంజ అంజమ్మ, సహా అధ్యక్షురాలు నాగపురి లక్ష్మి గురువారం తెలిపారు. అలయ ట్రస్ట్ ధర్మకర్త గుంజ అంజమ్మ సహ అధ్యక్షురాలు నాగపురి లక్ష్మీ ఆలయ కమిటీ ఆర్గనైజర్ గుంజ కృష్ణం రాజు పూజలు చేసారు. ఆలయ బోర్డ్ ఆఫ్ ట్రస్టులు నాగపురి వెంకటపతి రాజు, ప్రియదర్శిని ఆలయానికి అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు శుక్రవారం అన్నదానం జరుపుతారని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు గుంజా విజయ అద్వర్యంలో సభికుల సమ్మేళనం, జాతర ఈ నెల 24వరకు జరుగుతాయని తెలిపారు.

విద్యార్థులకు పెన్నులు,పెన్సిళ్లు పంపిణీ

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలంలోని కందగట్ల గ్రామానికి చెందిన శిగ వీరయ్యగౌడ్ 31వ వర్థంతి సందర్భంగా వారి కుమారుడు శిగ మహేష్ జెడ్పీఎచ్ఎస్ పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకి,మిగతా తరగతుల మెరిట్ విద్యార్థులకు రూ.4వేల విలువైన పరీక్షాప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్స్, పరీక్షా మెటీరియల్స్ బహూ కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.మురళికృష్ణ, బి.వెంకన్న ఇతర ఉపాధ్యాయుల బృందం, ఎం.శేఖర్, డి.లింగయ్య,మిత్రులు పాల్గొన్నారు.



విద్యతోనే సర్వతోముఖాభివృద్ధి

నవతెలంగాణ-మద్దిరాల



విద్యతోనే సర్వతోముఖ అభివృద్ధి జరుగుతుందనీ తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు అన్నారు.బుధవారం మండలకేంద్రంలో రూ.2.80 కోట్లతో కస్తూర్బాగాంధీ బాలికల కళాశాల నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని గురువులకు తల్లిదండ్రులకు మంచి పేర్లు తేవాలన్నారు. అనంతరం కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాల భవనం చుట్టూ ప్రహరీగోడను తన సొంత నిధులతో మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి,తహసీల్దార్ అమీన్‌సింగ్,ఎంఈఓ రాములు నాయక్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తేజ శ్రీ,కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు యాదవ్, ఎంపీటీసీ మార్తా అనితకృష్ణమూర్తి, కాంగ్రెస్ నాయకులు పచ్చిపాలవెంకన్న, ఎల్లుఅశోక్‌రెడ్డి, నల్లమాస ఉపేందర్, వల్లపు రమేష్‌యాదవ్ పాల్గొన్నారు.



విద్యార్థులకు చల్లా తేజ సహకారం అభినందనీయం

నవతెలంగాణ-నూతనకల్

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చల్లా తేజ విద్యార్థులకు సహకారం అందిస్తుండడం అభినందనీయమని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పశువులఅశోక్ యాదవ్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు తొణుకునూరు సైదులుగౌడ్ అన్నారు.గురువారం మండలపరిధిలోని వెంకేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌తో పాటు పరీక్షాప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేసి మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు యువజన కాంగ్రెస్ చేస్తున్న సహాయాన్ని స్ఫూర్తిగా తీసుకొని పేద విద్యార్థులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కుంట్లచంద్రారెడ్డి, పాఠశాల హెచ్ఎం వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ సైరెడ్డి సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పేర్ల గంగరాజు, పాల్వాయి సూరయ్య, పాల్వాయి పరుశరాములు,చూడి విజయ్‌రెడ్డి, యువజన కాంగ్రెస్‌నాయకులు పాల్వాయి జగదీష్, పాల్వాయి దిలీప్, లవన్,మదాసుదయాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రగతి ప్రమాణాలను పెంపొందించాలి

నవతెలంగాణ-మద్దిరాల

విద్యార్థుల ప్రగతి ప్రమాణాలను పెంపొందించాలని ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌ను ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల యొక్క ప్రగతి ప్రమాణాలను పరిశీలి ంచారు ఈ సందర్భంగా విద్యార్థులకు సులువైన పద్ధతిలో ప్రగతి సాధించే విధంగా నైపుణ్యాలను నేర్పించాలన్నారు. ఆయన వెంట ఎంపీఓ రాజేష్‌గౌడ్ ,ఉపాధ్యాయులు,అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.



'కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి'

నవతెలంగాణ-తిరుమలగిరి

అమలు కానీ హామీలతో పాటు బూటకపు వాగ్దానాలతో ప్రజలను మాయమాటలలో ముంచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని మాజీ మంత్రి ఈటెల రాజేందర్ పిలుపునిచ్చారు.బుధవారం సాయంత్రం తిరుమలగిరి మున్సిపల్‌కేంద్రంలో జరిగిన ప్రజా సంకల్పయాత్రలో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అమలు కానీ 400 హామీలను ఇచ్చి నేటి వరకు కూడా ఒకటి రెండు మినహా ఏ హామీలు కూడా నెరవేర్చలేక పోయారని చెప్పారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకే సాధ్యం కానీ హామీలను కాంగ్రెస్ ఎలా అమలు చేస్తుందో వేచి చూడాల్సిందేనన్నారు.రానున్న ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతు పలికి తమ పార్టీ అభ్యర్థులని గెలిపించాలని పిలుపునిచ్చారు.బీఆర్ఎస్‌తో తమ పార్టీకి పొత్తు ఉండదని చెప్పారు.ఆ పార్టీ పాలన నచ్చకనే తెలంగాణ ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని తెలిపారు.కాంగ్రెస్‌ను గెలిపిస్తే దేశం మొత్తం కుంభకోణాలతో దివాలా తీయడం ఖాయమని జోస్యంచెప్పారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మాజీ మంత్రి కృష్ణయాదవ్,మాజీ ఎంపీ బూరనర్సయ్య గౌడ్, భాగ్యారెడ్డి,మనోహర్‌రెడ్డి,కాసం వెంకటేశ్వర్లు, కడియంరామచంద్రయ్య,కన్నెబోయిన రాముయాదవ్ ,వై.దీనదయాల్, కొండాసోమయ్య, చిర్రబోయిన హనుమంతు, సుభాష్‌రెడ్డి, యాకవరెడ్డి, వేల్పుల బంగారి, కడియం సోమన్న తదితరులు పాల్గొన్నారు.



కొనసాగిన సమ్మక్క సారలమ్మ జాతర

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలో బుధవారం ప్రారంభమైన సమ్మక్క సారలమ్మ జాతర జాతర రెండవ రోజు వైభవంగా కొనసాగింది.ఈ సందర్భంగా గురువారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి కోలాటం, భజన పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వేణారెడ్డి, పోతుభాస్కర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ తూముల భుజంగరావు, మండలఅధ్యక్షులు సురేష్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న, దేవాలయ కమిటీ చైర్మెన్ నాతాల వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆర్తి కేశవులు, నాయకులు కుందూరు వెంకట్‌రెడ్డి, బండి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

వికలాంగుల పట్ల మానవత్వంతో వ్యవహరించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

వికలాంగుల పట్ల మానవత్వంతో వ్యవహరించాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో వికలాంగుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ)డైరీని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. వికలాంగులను అవమాన పర్చడం తగదన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల కులజాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.రామారావు, చొప్పరి వెంకన్న, కర్ణాకర్,సంతోష్, కప్పల సత్యం తదితరులు పాల్గొన్నారు.



పిల్లలకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించాలి

నవతెలంగాణ-చిలుకూరు

అంగన్‌వాడీసెంటర్లలో పిల్లలకు నాణ్యమైన పోషకారాన్ని అందించాలని చిలుకూరు మండల స్పెషల్ ఆఫీసర్ రూపేందర్‌సింగ్ అన్నారు.గురువారం మండలకేంద్రంలోని అంగనవాడి సెంటర్లను రేషన్‌షాపులను జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులు భోజన సౌకర్యాలను పరిశీలించి మాట్లాడారు.అంగన్వాడీ సెంటర్లలో పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు.అలాంటి భోజనమే పిల్లలకు పౌష్టికంగా ఎదుగుటకు ఉపయోగపడతాయన్నారు.అనంతరం రేషన్‌షాపు డీలర్లను తనిఖీ చేసి కొలతలలో ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా చూడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ధృవకుమార్, ఎంపీడీవో గిరిబాబు, ఆర్ఐ సీతయ్య పంచాయతీ ,కార్యదర్శి షరీపుద్దీన్, బిల్‌కలెక్టర్ ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా కేటాయింపులు...!

- కలెక్టరేట్‌లో ఇష్టానుసారంగా సిబ్బంది నియామకం
- క్యాంటిన్ కేటాయింపులోను విమర్శలు
- ముందుగా టెండర్లు పిలవాలని నిబంధన
- నిబంధనలు తుంగలో తొక్కిన అధికారులు

సాధారణంగా ప్రభుత్వం ద్వారా చిన్న పనిచేయాలన్నా పత్రికలకు ప్రకటనలు ఇచ్చి, పనులు అప్పగించాలి.అయితే జిల్లా కలెక్టరేట్‌లో అధికారులకు ఇవేవీ పట్టడం లేదు. అవుట్ సోర్సింగ్ పద్ధతిలో సిబ్బంది నియామకం, జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన క్యాంటిన్‌లకు టెండర్లు పిలవకుండానే తమకు కావాల్సిన వారిని కట్టబెట్టారు.ఇందులో అవినీతి, అక్రమాలు భారీగానే చోటు చేసుకున్నట్టు విమర్శలు గుప్పుమంటున్నాయి.

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

మొత్తం 13 మంది సిబ్బంది నియామకం...

ఇటీవల ప్రారంభించిన జిల్లా నూతన కలెక్టరేట్‌లో ఏడుగురు సెక్యూరిటీ గార్డ్స్,ముగ్గురు సీపర్లను అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో, మరో ముగ్గురు స్వీపర్లను రోజువారి కూలీ పద్ధతిలో సిబ్బందిగా నియమించారు.అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో సిబ్బందిని నియమించిన విషయంలో అధికారులు నిబంధనలను పాటించలేదని విమర్శలు వినవస్తున్నాయి.తమకు అనుకూలమైన వ్యక్తులకు రహస్యంగా ఉద్యోగాలు కట్టబెట్టారని ప్రచారం సాగుతున్నది.ఇక రోజువారి కూలి పద్ధతిలో స్వీపర్లను నియమించరాదనే నిబంధనలు ఉన్నాయి.క్యాటజెన్సీ విధానమని చెబుతున్నా.. ఈ విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసింది.



ఎంపిక చేయాల్సిందిలా..?

అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో ఒక్క ఉద్యోగం ఇవ్వాలన్న ముందుగా సీనియారిటి జాబితా ప్రకారం ఏజెన్సీని ఎంపిక చేయాల్సి ఉంటది.ఎంపిక చేసిన అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలు ఉద్యోగాలను భర్తి చేయుటకు రెండు వార్తాపత్రికలకు టెండరు నోటీసు ప్రకటన ఇవ్వాలి. దరఖాస్తుదారుల నుంచి అర్హులను కమిటీ ఎంపిక చేస్తుంది.అయితే జిల్లా కలెక్టరేట్‌లో చేపట్టిన సెక్యూరిటీ గార్డ్, సీపర్ల నియామకంలో నిబంధనలు పాటించలేదు. ముందుగా సెక్యూరిటీ సిబ్బందిని ఏ కమిటీ లేకుండా ఎంపిక చేసిన తర్వాత అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీని కేటాయించారు.ఇక స్వీపర్లను ఎంపిక చేసి రెండు నెలలు గడుస్తున్నా నేటికి ఏజెన్సీ ఎంపిక కాలేదు. దీంతో సిబ్బంది ఎంపిక వెనుక భారీగానే అవినీతి జరిగినట్టు ప్రచారం జరుగుతున్నది.కలెక్టరేట్ అడ్మినిస్టేట్ విభాగం నుంచే మొత్తం పైరవీలు జరిగినట్లు బహిరంగానే చర్చించుకున్నారు.

క్యాంటిన్ కేటాయింపులో విమర్శలు

సమీకృత భవనంలో ఏర్పాటు చేసిన క్యాంటిన్ కేటాయింపు విషయంలో కూడా విమర్శలు వస్తున్నాయి.క్యాంటిన్ కేటాయింపు పారదర్శకంగా జరుగలేదని ఆరోపణలు ఉన్నాయి.ఏండ్ల కాలం లీజ్ ప్రతిపాదికన క్యాంటిన్ కేటాయిస్తే.క్యాంటిన్ నిర్వహణకు అర్హులు, ఆశావహుల నుంచి టెండర్ పిలువాల్సిన అవసరం ఉన్నదని అంటున్నారు.కానీ ఇక్కడ ఏలాంటి టెండర్ లేకుండా ఏకపక్షంగా నెలకు రూ.10వేల అద్దెప్రతిపాదికన క్యాంటిన్‌ను కేటాయిస్తున్నట్లు ముందుగా ప్రచారం జరిగిన నేటి వరకు అద్దె ఫిక్స్ కాలేదని తెలుస్తుంది.అదేవిధంగా ఇటీవల కలెక్టరేట్‌లో జీరాక్స్ సెంటర్‌కు గదిని కేటాయించగా సెంటర్‌ను ఏర్పాటు చేశారు.కానీ అద్దె ఫిక్స్ చేయకపోవడంతో విమర్శలు వస్తున్నాయి.

ముందుగా నే నోటిఫికేషన్ సిద్ధం చేసిన అధికారులు

జిల్లా సమీకృత కలెక్టరేట్ ప్రారంభానికి ముందే నూతనకలెక్టరేట్‌లో సెక్యూరిటీగార్డ్స్, స్వీపర్ల నియామకం, క్యాంటిన్ జీరాక్స్ సెంటర్ కేటాయింపులకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ కార్యాలయం నుంచి ప్రెస్‌నోట్ సిద్ధం చేశారు.అయితే టెండర్ నోటీస్ ఇవ్వాలని నిర్ణయించి దానిని నిలిపివేశారని ప్రచారం జరిగింది. కాని కలెక్టరేట్ ప్రారంభం తర్వాత టెండర్ నోటీస్ జారీ చేయకుండా ఇష్టానుసారంగా, నియామకాలు కేటాయింపులు చేశారు. దీని వెనక రాజకీయ ప్రమేయం ఉన్నట్లు ప్రచారం. కాగా అర్హులకు అన్యాయం జరిగిందని, మళ్లీ టెండర్ పిలిచి నియామకాలు చేపట్టాలని, క్యాంటిన్ జీరాక్స్ సెంటర్ కేటాయింపులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆగ్రోఫెడ్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేలు

నవతెలంగాణ-నూతనకల్

ఎరువుల దళారుల నుండి కాపాడే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఆగ్రో ఫెడ్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేలు అన్నారు గురువారం కేంద్రంలో రైతుఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆగ్రోఫెడ్ కార్యాలయాన్ని ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ అన్ని రకాల ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంతో పాటు రకాల ఆగ్రోస్, ఆగ్రోఫెడ్ సంస్థలలో లభిస్తాయని అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఎన్జీవో సంస్థల ఆధ్వర్యంలో నడిచే ఈ సంస్థ ఎలాంటి మోసాలకు పాల్పడిన కఠినచర్యలు తప్పవని యజమాన్యాన్ని హెచ్చరించారు.తాను ఒక రైతు కుటుంబానికి చెందిన వ్యక్తిని రైతు ఇబ్బందులను తనకు తెలుసునన్నారు.సకాలంలో ఎరువులు అందక అనేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.అనంతరం ఎస్సారెస్పీ జలాల నీరు లింగంపల్లి చెరువుకు రావటానికి ఒక్క వ్యవసాయ రైతు తన భూమి నుండి నీటిని రానివ్వటం లేదని గతంలో ఎస్సారెస్పీ కాల్వ తవ్వినప్పటికీ అది ఆక్రమణకు గురైందని రైతులు వినతిపత్రాన్ని అందజేశారు.వెంటనే సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కంపెనీ లిమిటెడ్ మండల అధ్యక్షుడు చిత్తలూరి నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి,ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి,ఉద్యానవన శాఖ డివిజన్ అధికారిణి స్రవంతి, మండల వ్యవసాయ శాఖ అధికారి మురళి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి,నాయకులు కొంపల్లి మల్లా రెడ్డి, పగ్గిళ్ళ అశోక్‌రెడ్డి, తీగల గిరిధర్‌రెడ్డి,గోరుగంటి రామ్‌కిషన్‌రావు, పసుల అశోక్‌యాదవ్, ఉప్పుల పాపయ్య తొణుకునూరి సైదులు ,పచ్చిపాల వెంకన్న, పాల్వాయి నాగరాజు, కట్టమల్లారెడ్డి, బాణాల మల్లారెడ్డి,కూసు వెంకన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.





మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలి

- ప్రముఖ వైద్యులు సుబ్బారావు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని ప్రముఖ వైద్యులు సుబ్బారావు అన్నారు.గురువారం పట్టణంలోని కల్యాణచక్రవర్తి లాడ్జి సమీపంలో ఏర్పాటు చేసిన వాణిశ్రీ హాస్పిటల్‌ను ప్రారంభించి ఆయన మాట్లాడారు.పేదలకు తక్కువ ఖర్చులో నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా వాణిశ్రీ ఆస్పత్రిని ఏర్పాటు చేసిన డాక్టర్ ఎస్ మహేష్‌ను అభినందించారు.అనంతరం డాక్టర్ సుబ్బారావును ఆస్పత్రి యాజమాన్యం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రమోహన్, డాక్టర్ రాజేష్, డాక్టర్ యశ్వంత్, కుటుంబసభ్యులు నాగమల్లేశ్వరరావు, వాణిశ్రీ, లహరి, మధు, మణి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నవతెలంగాణ-కోదాడరూరల్

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పరిధిలోని కోమర బండ 65వ నెంబర్ జాతీయ రహదారిపై గురువారం చోటు చేసుకుంది.రూరల్ ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా గురజాల గ్రామానికి చెందిన యాగంటి లక్ష్మి (55) తన భర్తతో కలిసి సూర్యాపేటలో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి తన స్వగ్రామం వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలోని కొమరబండ వద్ద జాతీయ రహదారి పై వెనక నుండి లారీ ఢీకొట్టడంతో లక్ష్మీ అక్కడకక్కడే మృతి చెందింది.మృతురాలి కుమారుడు శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శుభకరణ్‌సింగ్ మృతికి కేంద్రం బాధ్యత వహించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

కనీస మద్దతు ధర చట్టం కోసం దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతులపై హర్యానా పోలీసులు కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం చేసిన దాడిలో మృతి చెందిన యువ రైతు శుభ కరణ్ సింగ్ మరణంపై బీజేపీ బాధ్యత వహించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.రైతులపై పోలీసుల దాడిని ప్రజాస్వామ్యవాదులు, మేధావులు అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. రైతుల సమస్యలను పరిష్కరించలేని బీజేపీ ప్రభుత్వం దాడి చేసి రైతులను చంపడం దుర్మార్గ చర్య అని ధ్వజమెత్తారు. ఫిబ్రవరి 21న చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టిన రైతాంగం పై పంజాబ్, హర్యానా సరిహద్దు ఖీ నౌరి వద్దా రైతాంగం పై పోలీసు యంత్రాంగం జరిపిన పాశవిక దాడులలో మరణించిన శుభకరణ్ సింగ్ కుటుంబానికి సంతానం సంతాపాన్ని తెలియజేస్తున్నామని తెలిపారు.పోలీసు కాల్పుల్లో మరణించిన శుభకరణ్ సింగ్ కుటుంబానికి రూ.50 లక్షల ఆర్థికసాయం అందించి పోలీసు కాల్పుల్లో క్షతగాత్రులైన రైతు కుటుంబాలకు రూ.20 లక్షల ఆర్థికసాయం అందించి కేంద్రం ఆదుకోవాలని కోరారు.రైతులపై కాల్పులు జరిపిన పోలీసులను తక్షణమే గుర్తించి వారిని ఉద్యోగం నుండి తొలగించాల్సిన బాధ్యత మోడీ ప్రభుత్వం పై ఉందని తెలిపారు. రైతాంగానికి మద్దతుగా కార్మికవర్గం, కార్మిక,కర్షక మైత్రితో కేంద్ర ప్రభుత్వం రైతులపై జరిపిన కాల్పులను నిరసిస్తూ ఫిబ్రవరి 23 బ్లాక్ డేగా నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపాలని నిర్ణయించామన్నారు.జిల్లావ్యాప్తంగా నిరసనలు తెలియజేయాలని తెలిపారు.



సూర్యాపేటలో.

మోతె : హర్యానా, పంజాబ్ సరిహద్దుల్లో హర్యానాకు చెందిన పోలీసులు ఫాసిస్టు హంతక స్వభావంతో అత్యంత కర్కశంగా జరిపిన కాల్పుల్లో పంజాబ్ రాష్ట్రానికి చెందిన బటిండా జిల్లాలోని బాలన్ గ్రామానికి చెందిన 24 సంవత్సరాల యువరైతు శుభకరణ్‌సింగ్ మరణించాడని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.బరితెగించి కాల్పులకు తెగబడిన సంబంధిత హర్యానా పోలీసులను వెంటనే హత్యా నేరం కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కాల్పుల సంఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతులు పండించిన (పంటకు ఎం.ఎస్.పి) పంటలన్నింటికీ కనీస మద్దతు ధర ఉత్పత్తి వ్యయంపై ఒకటిన్నర రేట్లు చెల్లించాలని, రుణ విమోచన చట్టం తీసుకురావాలని, విద్యుత్ సవరణ బిల్లు ద్వారా విద్యుత్‌రంగ ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలనికోరారు.

తుంగతుర్తి : హర్యానా,పంజాబ్ సరిహద్దుల్లో హర్యానాకు చెందిన పోలీసులు ఫాసిస్టు హంతక స్వభావంతో అత్యంత కర్కశంగా జరిపిన కాల్పుల్లో పంజాబ్ రాష్ట్రానికి చెందిన బటిండా జిల్లాలోని బాలన్ గ్రామానికి చెందిన 24 సంవత్సరాల యువరైతు శుభకరన్ సింగ్ మరణించాడని దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్ తెలిపారు. ఈమేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

మద్దిరాల : హర్యానా,పంజాబ్సరిహద్దుల్లో రైతాంగంపై పోలీసులుకాల్పులు జరపడం అన్యాయమని మోడీ ప్రభుత్వం పోలీసుల చేత రైతు ఉద్యమాన్ని అణిచివేయాలని ఆలోచనలను మానుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి అన్నారు. బుధవారం మద్దిరాల మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం కోసం పోరాటం చేస్తున్న రైతులపై కాల్పులు జరపడం దుర్మార్గమైన చర్య పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కల్లేపల్లిభాస్కర్, మండల నాయకులు సైదులు ,ఉపేందర్, మీనయ్య, మల్లయ్య, నారాయణ పాల్గొన్నారు.

గరిడేపల్లి : దేశ రాజధాని ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వ కాల్పులకు తెగబడడం బాధాకరమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్‌కె.యాకుబ్ ఆందోళన వ్యక్తం చేశారు.మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.

అంగన్వాడీ కేంద్రాల్లో మౌలికవసతులు కల్పించాలి

- జెడ్పీసీఈఓ అప్పారావు

నవతెలంగాణ-మోతె



అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండేలా చూడాలని జెడ్పీ సీఈఓ వీవీ. అప్పారావు స్థానిక అధికారులను కోరారు.గురువారం మండల కేంద్రంలో అంగన్వాడీకేంద్రాన్ని, ఎస్సారెస్పీ కాల్వలో జరిగిన ఉపాధిపనులను, సీసీరోడ్డు నిర్మాణపనులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీకేంద్రాల్లో పసిపిల్లల ఆలనాపాలనకు విద్యకు సరైన వసతులు కల్పించినప్పుడే చదువు వైపు వారి మనస్సును తిప్పుకోవచ్చన్నారు.తప్పనిసరిగా కేంద్రాల్లో విద్యుత్,ఫ్యాన్, బల్బు, నీటి వసతి ఉండేటట్టుగా చూడాలని ఆదేశించారు.ఈ సమావేశంలో స్పెషల్ అధికారి సీతారాంనాయక్, ఎంపీడీఓ హరిసింగ్‌నాయక్, సూపరింటెండెంట్ వెంకటాచారి,ఏపీఓ నగేష్,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

సాగర్‌ను సందర్శించిన కేఆర్ఎంబీ సభ్యులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ డ్యామ్ మరమ్మతుల పనులను పర్యవేక్షించుటకు కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ సూపర్డెంట్ ఇంజనీర్ వరలక్ష్మి మరియు అధికారుల బృందం గురువారం నాగార్జునసాగర్ చేరుకున్నారు. ప్రతి ఏడాది వర్షాకాలం కంటే ముందస్తుగా డ్యాం మరమ్మతు పనులను తెలంగాణ ప్రభుత్వం చేపట్టేది. కానీ ఈ ఏడాది మాత్రం ఆంధ్ర, తెలంగాణ మధ్య నెలకొన్న జలవివాదం కారణంగా మరమ్మతులను ఏపి ప్రభుత్వం అభ్యంతరం తెలపడంతో కేఆర్‌ఎంబి బృందం రంగంలోకి దిగడం ప్రాధాన్యతను సంతరించుకుంది. మరమ్మతుల విషయంలో ఏపీ వైపు ఉన్న కుడికాలువకు సంబంధించిన ఒక గేటు గతంలో కొట్టుకుపోగా.. ఆ గేటుతోపాటు 8 గేట్లను తెలంగాణ ప్రభుత్వం నూతన మరమ్మతులు చేపట్టింది. ఆగేట్ల పైన బీటీరోడ్ల మరమ్మతులు, ఇతర పనులను చేయాల్సి ఉంది. ఇక గేట్లు ఉండే క్రేన్‌కు సంబంధించిన పట్టాల పనులు కూడా పూర్తవ్వాల్సి ఉండగా దీనిపై అభ్యంతరం తెలుపుతూ ఈనెల 16వ తేదీన కృష్ణాబోర్డుకు ఏపీ సర్కారులేఖ రాసింది. 2014 రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ అనంతరం శ్రీశైలం డ్యామ్ నిర్వహణ బాధ్యతలను ఆంధ్రప్రదేశ్, నాగార్జునసాగర్ డ్యామ్ బాధ్యతలను తెలంగాణ నిర్వహిస్తోంది. పనులు జరుగుతుండగా.. ఓ దశలో సీఆర్‌పీఎఫ్ అడ్డుకోగా.. మరోవైపు లేఖలతో ఏపీ అభ్యంతరాలు తెలిపింది. దాంతో కృష్ణాబోర్డు అనుమతితో ఇటీవలే పనుల్లో కదలిక వచ్చింది. ఏపీ అభ్యంతరాల నేపథ్యంలో కృష్ణాబోర్డు రంగంలోకి అట్టి పనులను ఎటువంటి అభ్యంతరాలు లేకుండా చేపట్టుటకు ఆదేశాలు జారిచేయడం జరిగింది.మరమ్మతుల పురోగతిని, సాగర్ డ్యామ్ పూర్తి వివరాలను ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల పాటు నాగార్జునసాగర్ డ్యాం పై చేపట్టనున్న మరమ్మత్తు పనులను కె.ఆర్.ఎం.బి అధికారులు పరిశీలించనున్నారు. వీరితో పాటు కృష్ణారివర్ మేనేజ్‌మెంట్ బోర్డు టీం మరియు తెలంగాణ నీటిపారుదల శాఖ ఎస్‌ఈ నాగేశ్వరరావు, ఈఈ మల్లికార్జున, డిఈ శ్రీనివాస్ రావు, ఏఈ కృష్ణయ్య, సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్, నాగార్జునసాగర్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, అసిస్టెంట్ కమాండెంట్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగులు పనితీరు మెరుగుపర్చుకోవాలి

- ఆర్డీవో సూర్యనారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్



ఉద్యోగులు పని తీరు మెరుగు పర్చుకోవాలని ఆర్డీఓ సూర్య నారాయణ అన్నారు.గురువారం కలెక్టర్ ఆదేశాల మేరకు పలు రేషన్ దుకాణాలను, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని, కొమరబండలో పార్‌బాయిల్డ్ మిల్లులను తనిఖీ చేశారు.అంగన్‌వాడీలోని పిల్లల అటెండెన్స్‌ను, వారికి ఇచ్చే పోషకాహారం పదార్థాలను, ఉపాధ్యాయుల అటెండెన్స్‌ను పరిశీలించారు.రేషన్‌డీలర్లు, రైస్‌మిల్ యజమానులు నిబంధనలను పాటించాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డీటీ రాంరెడ్డి, సీసీ విక్రమ్ పాల్గొన్నారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠినచర్యలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి అన్నారు.గురువారం తెల్లవారుజామున కొండమల్లేపల్లి పట్టణంలోని దేవరకొండ రోడ్డు తహసీల్దార్ ఆఫీస్ వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా ఇతరులు ఇచ్చిన సమాచారం మేరకు ట్రాక్టర్లు పట్టుకొని కేసు నమోదు చేయడంతో పాటు సీజ్ చేశారు.



పరీక్షాకేంద్రాలను తనిఖీ చేసిన ప్రత్యేకాధికారి

నవతెలంగాణ-గరిడేపల్లి



మండలకేంద్రమైన గరిడేపల్లిలో వచ్చే నెలలో జరగనున్న పదవతరగతి పరీక్షలు నిర్వహించే కేంద్రాలను మండల ప్రత్యేకాధికారి శ్యాంసుందర్‌ప్రసాద్, ఎంపీడీఓ వనజతో కలిసి గురువారం పరిశీలించారు.పరీక్షాకేంద్రాలకు. అవసరమైన వసతులను కల్పించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గరిడేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు కస్తూర్బా పాఠశాలను పరీక్షలకోసం సిద్ధం చేయాలని కోరారు. పాఠశాల పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు.అనంతరం గరిడేపల్లిలోని నర్సరీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చత్రునాయక్, కస్తూర్బా పాఠశాల అధికారి శైలజ, ఏపీఓ సురేష్, పంచాయతీ అధికారి పోలెసురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత తదితరులు పాల్గొన్నారు.

'సమభావన సంఘాలకు వడ్డీ లేని రుణాలివ్వాలి'

నవతెలంగాణ-నకిరేకల్

సమభావన సంఘాలకు వడ్డీ లేని రుణాలివ్వాలని ఐద్వా జిల్లా కార్యవర్గ సభ్యురాలు చెన్నబోయిననాగమణి డిమాండ్ చేశారు.గురువారం నకిరేకల్ పట్టణంలోని మూసీరోడ్డు, పన్నాలగూడెం ప్రాంతాలలో సమభావన సంఘాల మహిళలపై సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు బహురోజు ఇందిరా, ప్రతినిధులు పద్మ కాంతమ్మ, అంతమ్మ, రాంపల్లి ఇందిరా, సుంకి మనెమ్మ ,అనిత, సోమమ్మ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేత



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం 22 మందికి కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నాలుగు గ్యారంటీ పథకాలను అమలుచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్, వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, కోరగోని లింగస్వామి, బండమీది మల్లేశం, ఎమ్‌డి.బాబాషరీఫ్, నాయకులు దండ అరుణ్‌కుమార్, బొడిగె బాలకృష్ణగౌడ్, చెవగోని వెంకటేశ్‌గౌడ్, బత్తుల అంజనేయులు, ఉబ్బు వెంకటయ్య, సీతారామచంద్ర దేవాలయకమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, మహిళలు పాల్గొన్నారు.

షాదీముబారక్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-భువనగిరిరూరల్



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భువనగిరి పట్టణానికి చెందిన 26 మంది లబ్ధిదారులకు షాదీముబార్ చెక్కులను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ లకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, ప్రతి నిరుపేద ముస్లిం మైనారిటీ లకు ప్రభుత్వం నుండి సంక్షేమ ఫలాలు అందజేయాలనీ సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని ఆయన సారథ్యంలో అందరికి లబ్ది చేకూర్చే విధంగా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, భువనగిరి తాసిల్దార్ అంజిరెడ్డి,నాయకులు ఎండి మజహర్, లాయిక్ అహ్మద్, సలావుద్దీన్, ఎండి అతహర్, ఎండీ రషీద్, అక్తర్‌లు పాల్గొన్నారు.

ఘనంగా చిన్నమేడారం జాతర

● దర్శించుకున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని కుర్రారం గ్రామంలోని చిన్న మేడారం జాతరలోని కొలువైన సమ్మక్క తల్లిని గురువారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మాజీ మంత్రివర్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోత్కుపల్లి నర్సింలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారిని ఆలయ కమిటీ చైర్మన్ సంపత్, సత్తయ్య లు శాలువాతో, పూలమాలతో సన్మానించారు. అనంతరం ఆలేరు శాసనసభ్యులు వీర్ల ఐలయ్య భక్తులకు బంగారం ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండం సంజీవరెడ్డి, గుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధు రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, నాగిర్తి రాజిరెడ్డి, సిలువేరు బాలరాజు గౌడ్, బుడియే పెంటయ్య





గౌడ్, కేదార్ గౌడ్, రాంజీనాయక్, శంకర్ , రాపోలు లక్ష్మారెడ్డి,వీరయ్య, సర్పంచులు ఎంపిటిసిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

మేడారాన్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి..

చల్లూరు యాదాద్రి మేడారానికి గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి మొక్కలు చెల్లించుకుని బంగారం సమర్పించి పూజలు నిర్వహించారు. సమ్మక్క సారక్క దీవెనలతో రాష్ట్ర ప్రజలు పైన, రైతాంగం పైన దీవెనలు ఉండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరి గౌడ్ జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్ మదర్ డైరీ డైరెక్టర్ గొల్ల స్వల్లి రామిరెడ్డి, చింతలపూడి వెంకట్రామిరెడ్డి, అర్కాల గాల్ రెడ్డ మండల పార్టీ సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, చల్లూరు సర్పంచ్ పంచ వీరారెడ్డి గుంటి మధుసూదన్ రెడ్డి, తిరుమలేష్, మేక వెంకటేశ్వర రెడ్డి, రామిండ్ల నరేందర్ కల్లూరి నరసింహారెడ్డి, పల్లె సంతోష్ గౌడ్, కటకం స్వామి, రాము నాయక్, దొంకెన మహేందర్ గౌడ్, బొంగోని ఉప్పలయ్య గౌడ్, కటకం పెద్ద వెంకటేష్, , రాగిరి కుమార్ గౌడ్ పాండు, చిన్న వెంకటేష్, మీస బాల మల్లయ్య సార్, పంబ కరుణాకర్, మాటూరి రాజయ్య, నీల బిక్షపతి, జి నాగరాజ్, మధు, వరిమడ్ల బాలకృష్ణ, మిట్ట కార్తీక్ గౌడ్, పాల్గొన్నారు.

గద్దెపై కొలువుదీరిన సమ్మక్క...

చిన్న మేడారం, చల్లూరు, లక్ష్మక్కపల్లి, ప్రాంతాలలో మూడు చోట్ల సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా గురువారం సమ్మక్కతల్లి గద్దెపైకి చేరుకుంది. కుర్రారంలోని సమ్మక్క ప్రాంగణమంతా జనసంద్రంతో శివసత్తుల పూనకాలతో హంగు ఆర్భాటాల మధ్యన గురువారం సాయంత్రం సమ్మక్కపల్లి తూర్పు ప్రాంతంలో ఉన్న పులిగుట్ట నుండి ప్రాంగణంలోని గద్దమీదికి కొలువుదిరింది. అదేవిధంగా చల్లూరు గ్రామ పరిధిలోని యాదాద్రి మేడారం జాతర సందర్భంగా పడమటి గుట్ట నుండి ఊరేగింపుగా కుంకుమ భరిణ రూపంలో ఉన్న సమ్మక్క తల్లిని అంగరంగవైభవంగా గద్దె పైకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పోలీసులు సంబంధిత శాఖ అధికారులు వసతులు ఏర్పాటు చేశారు. జాతరకు ఆంధ్ర, మహారాష్ట్ర, చత్తీస్గడ్ రాష్ట్రాల ప్రజలు కూడా వచ్చారు. యాదాద్రి మేడారం చల్లూరు జాతర సందర్భంగా నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులు ఏర్పాటు చేశారు. వ్యాపారస్తులకు ఉచితంగా స్థలాలను కేటాయించారు. గురువారం సమ్మక్క తల్లిఊరగుట్ట నుండి గద్దెల పైకి కొలువుదిరింది. యాదాద్రి మేడారం చల్లూరు నిర్వాహకులు తెలిపారు. 23వ తేదీ శుక్రవారం మొక్కులు చెల్లించే కార్యక్రమం ఉంటుందని చెప్పారు.



కొలువుదీరిన వనదేవతలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణ శివారు కొలనుపాక మధ్యలో వెలసిన శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతల జాతర అంగరంగ వైభవంగా సమ్మక్క సారలమ్మ వెంచర్ నిర్వాహకులు సబిత రెడ్డి ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో నిర్వహిస్తున్నారు. బుధవారం ప్రారంభమైన సమ్మక సారలమ్మ జాతర నేడు, రేపు కొనసాగనుంది. ఈ సందర్భంగా జాతర నిర్వాహకురాలు సబితా రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల క్రితం అమ్మవార్లు తనకి కలలో వచ్చారని, జాతర జలపాలని కోరారని వనదేవతల దీవెనతో జాతర అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. కోరిన కోరికలు తీర్చే తల్లులు ఇలవేలు పన్నారు. రానున్న రోజుల్లో ఆలేరు పరిసర ప్రాంత ప్రజల కొరకు సమ్మక-సారలమ్మల పేరు మీద మెరుగైన ఉచిత వైద్యం అందించే విధంగా ఆసుపత్రి నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. జాతర సందర్భంగా విద్యుత్ దీపాలు, నిటీ వసతి, మరుగుదొడ్లు ,మూత్రశాలల ఏర్పాటు ఇతర సౌకర్యాలు భక్తులకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శేషాద్రి నాయుడు, శ్రీధర్, సమ్మక్క సారలమ్మ జాతర నిర్వాహకులు , వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

● అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు



నవతెలంగాణ-భువనగిరిరూరల్

అదనంగా ఇచ్చిన సీఎంఆర్ లక్ష్యాన్ని ఈనెల 29 లోపు పూర్తి చేయాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ భాస్కరరావు మిల్లర్లకు సూచించారు. గురువారం ఆయన తన ఛాంబర్లో మిల్లర్లతో సమావేశమై అదనంగా ఇచ్చిన 15 వేల మెట్రిక్ టన్నుల సిఎంఆర్ లక్ష్యాన్ని గడువు ముగుస్తున్నందున ఈనెల 29 లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, మిల్లుల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్డీఓ, ఏసీపీలను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



నూతనంగా పదవి బాధ్యతలు తీసుకున్న చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్ అధికారి వెల్మ శేఖర్ రెడ్డి చౌటుప్పల్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పటోళ్ల మధు సూదన్ రెడ్డిలను గురువారం చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి మండల అధ్యక్షులు బోయ దేవేందర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహగౌడ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాధగోని శేఖర్ గౌడ్,వెంకటేష్ మహాజన్,దొనకొండ కృష్ణ తదితరులు కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో సన్మానించారు.

సమ్మక్క సారలమ్మలకు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని బేగంపేటకు చెందిన సామాజిక కార్యకర్త జెల్ల పరమేష్ గురువారం చల్లూరు గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ వన దేవతల గద్దెల వద్దకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పంచ వీరారెడ్డి, బాలకృష్ణ నగేష్, ఉప్పల వంశీ, గ్రామస్తులు అభిమానులు పాల్గొన్నారు.

నుతన



వధూవరులను ఆశీర్వదించిన సునీత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేర్ పట్టణంలో గురువారం ఇమ్మిడి నర్సిమ్మరెడ్డి గార్డెన్స్‌లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ జుకంటి రవీందర్ తమ్ముడు, జూకంటి కుమార్ కూతురు వివాహ వేడుకలలో ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులుపుట్ట మల్లేష్ గౌడ్,దాసి సంతోష్,జుకంటి శెంకర్, వెంకటేష్, ఫయాజ్, రవి పాల్గొన్నారు.



గంగసానిపల్లిలో ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండల పరిధిలోని గంగసానిపల్లి గ్రామంలోని శివాలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయం గుడి నిర్మాణానికి రెండు లక్షల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎంపిటిసి పాశం శివానంద్ చెక్కుల వెంకటేష్, జిలుగు సతీష్ పవన్, ఎడ్ల శీను నాగేష్ ఆనంద్ వెంకట్ సత్యనారాయణలు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యనందిస్తాం

● ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య అందిస్తామని, చదువుకుంటేనే ఉన్నత అవకాశాలు సాధ్యం అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం యాదగిరిగట్ట మండలం మల్లాపురం దేవనయకుల మర్రి, ప్రభుత్వం అధికారికంగా సద్గురు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి మహొత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అందరికీ ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ బడులను బలోపేతం చేసి అందరికీ అంతరాలు లేని విద్యను అందిస్తామని తెలిపారు. అప్పట్లో రిజర్వేషన్ తీసుకువచ్చి విద్య, ఉద్యోగాలలో గిరిజనులకు సమాన అవకాశాలు అందించింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. గుడి కట్టడానికి స్థలం ఇస్తామని మాట ఇస్తున్నాం అన్నారు. గుడి కట్టడానికి 10 లక్షల రూపాయలు విరాళం కూడా ఇస్తాను అన్నారు. వచ్చే సంవత్సరం జయంతి ఉత్సవాలలో గుడికి పునాది వేద్దాం అన్నారు. మెడికల్ కాలేజీ మల్లాపురం గ్రామంలోనే నిర్మిస్తామని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు అబద్ధపు ప్రచారాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే, సురేష్, జడ్పీ సీఈవో శోభారాణి, జడ్పీ వైస్ చైర్మన్ బీకూ నాయక్, శంకర్ నాయక్, ఎంపీపీ చీర శ్రీశైలం, జడ్పిటిసి తోటకూర అనురాధ, ఎంపిటిసి కర్రే విజయ వీరయ్య, ఉమ్ల నాయక్, జహంగీర్ గౌడ్, మండల కోఆప్షన్ మెంబర్ యాకుబ్, అరవింద్ గౌడ్ పాల్గొన్నారు.

భక్తులు బంగారు ఆభరణాలపై జాగ్రత్త వహించాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్ళే భక్తులు వీలైనంత వరకు విలువైన వస్తువులు, నగదు, బంగారు ఆభరణాలు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని భువనగిరి రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ భక్తులకు సూచించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంటి నుండి బయట ప్రదేశాలకు వెళ్ళేటపుడు మీ చుట్టుపక్కల ఇంటి వారికి, స్థానిక పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలని, ఇంటి ముందు రూమ్‌లో లైట్ ఆన్ చేసి వెళ్లాలని, ఇంటి ముందు చెప్పులు విడిచిపెట్టి ఉంచాలని, మీ ప్రాంతంలో అపరిచిత వ్యక్తులు సంచరించినా, నెంబర్ ప్లేట్ లేని వాహన దారులు, అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. రాత్రి పూట ఆరు బయట గానీ, డాబా పైన కానీ నిద్రించవద్దని, ఇంటి తాళం చెవి జాగ్రత్తగా దాచిపెట్టుకోవాలని, బంగారు ఆభరణాలు మెడలో ధరించినపుడు జాగ్రత్త వహించాలని, బస్సుల్లో, ఆటోలో, రద్దీగా ఉన్న ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, దొంగతనాలు కాకుండా పోలీసులతో పాటు పౌరులుగా మీరు, మీ గ్రామంలోని యూత్ సభ్యులను రాత్రి గస్తిలో పోలీసులతో పాటు తిరిగి మీ గ్రామ శ్రేయస్సుకు భాధ్యత ఉందన్నారు. ఏ సమస్య ఎదురైనా వెంటనే పోలీస్ ఎమర్జెన్సీ నెంబర్ 100 కి కాల్ చేయండి. లేదా భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ నెంబర్ 8712662733 కి లేదా భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ 871266 2472 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

బీర్ల ఐలయ్య చాంబర్ ఏర్పాటు

● హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ఛాంబర్ కేటాయించడంతో గురువారం ప్రారంభోత్సవనికి ముఖ్యఅతిథిగా స్పీకర్ గడ్డం ప్రసాద్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఛాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం యాదాద్రి ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేసి లడ్డు ప్రసాదం అందజేశారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, బీర్ల ఐలయ్యకి శుభాకాంక్షలు తెలిపారు. యాదాద్రి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్లు ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి,ఆర్ అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి,స్పీకర్ గడ్డం ప్రసాద్ కి తనను గుర్తించి ప్రభుత్వ విప్ గా నియమించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఛాంబర్ ద్వారా ఆలేరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి, నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేసి ప్రభుత్వం అందజేస్తున్న ఫలాలను ప్రతి లబ్దిదారునికి అందించేందుకు కృషి చేస్తానని బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి,ఎంపీపీ శ్రీశైలం, అశోకు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇరసారపు యాదగిరి, వెంకటేశ్వరరాజు, నీలం పద్మా వెంకటస్వామి, తుంగ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



పురపాలక సంఘం బడ్జెట్ సమావేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘం సర్వసభ్య సమావేశం గురువారం మున్సిపల్ చైర్మెన్ వస్పర్ శంకరయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఆదాయం వనరులు ఖర్చుల గురించి చర్చ నిర్వహించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు, పట్టణ ప్రగతి నిధులు, నీటి పైపుల నిర్మాణం, పార్కుల ఏర్పాటు, మున్సిపల్ బిల్డింగ్, డెవలప్మెంట్ వర్క్స్ అంశాల గురించి చర్చించారు. ఎమ్మెల్యే, ఎంపీ విధులతో చేపట్టిన పనులు, వేప్మా స్ట్రీట్ వండర్స్, డిపాజిట్ లోన్స్ గురించి చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం వైస్ చైర్మన్ ఎం మాధవి, కమిషనర్ కే లక్ష్మి, కౌన్సిలర్లు దయామని, రాములు, నర్సింహులు, శ్రీకాంత్, కౌన్సిల్ సభ్యులు బి లత, రాజేష్, పురపాలక సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



స్వాతంత్ర సమరయోధుడు భారతరత్న గ్రహీత, దేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 66వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతులమీదుగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం దేశ స్వాతంత్రం కోసం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జైలు జీవితం గడిపారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లో సుదీర్ఘ కాలం పని చేసి దేశానికే తొలి విద్య శాఖః మంత్రి గా పని చేసారని అన్నారు.అతడు ఆల్ హిలాల్ పత్రిక ను కూడ స్థాపించాడని అన్నారు.దానితో పాటు మౌలానా ఆజాద్ విశ్వ విద్యాలయాన్ని నెలకొల్పాడని చాలా మంది అక్కడ చదువుకొని మంచి హొదాలో ఉన్నారని, నేటి యువత కూడా మౌలానా ఆజాద్ అడుగు జాడల్లో నడవాలని మైనారిటీ లకు పిలుపునిచ్చారు.

నిశ్చితార్థంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండల కేంద్రానికి చెందిన మన తెలంగాణ రిపోర్టర్ బేతాళ శ్రీనివాసులు కుమార్తె బేతాళ రవళి సందీప్ ల నిశ్చితార్థ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గుడేబాల నరసింహ, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు, అఖిలపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి ఘనస్వాగతం



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

బీజేపీ తెలంగాణ విజయ సంకల్ప యాత్రలో భాగంగా మండలానికి వచ్చిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణరెడ్డికి చౌటుప్పల్ మండలం పంతంగి టోల్గేట్ వద్ద పంతంగి ఎంపీటీసీ బోయ ఇందిరసంజీవ ఘనంగా స్వాగతం పలికారు. గురువారం విజయ సంకల్ప యాత్ర సభకు నారాయణపురంకు వెళుతున్న కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి, వీరారెడ్డి రిక్కల సుధాకర్ రెడ్డి, మునగాల శివాజీ రెడ్డి పాల్గొన్నారు.

సేవాలాల్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

● ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనీల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి రావి భద్రారెడ్డి ఫంక్షన్ హాలులో సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ 285 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలు సేవాలాల్ మహరాజ్ వారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ గిరిజన జాతికి అందించిన సేవలను అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, ఇన్ ఛార్జీ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎంఎ కృష్ణన్, ఎంపిపి నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, ఎంపిపి నూతి రమేష్, జిల్లా సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బానోతు రాములునాయక్, ఉపాధ్యక్షులు ధరావత్ సతీష్ నాయక్, ప్రధాన కార్యదర్శి బానోతు గోపీ నాయక్, కోశాధికారి రాజేంద్ర నాయక్, కార్యవర్గ సభ్యులు, గిరిజన ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతు మరణానికి మోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



పంజాబ్, హర్యానా బార్డర్‌లో రైతులపై రబ్బరు బుల్లెట్‌లు కురిపించడంతో యువరైతు శుభకరన్ సింగ్ మరణానికి మోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ఆలేరు పట్టణంలో గురువారం రైల్వేగెట్ వద్దలో శుభ్ కరన్ సింగ్ మరణాన్ని ఖండిస్తూ రైతు, కార్మిక, ప్రజా సంఘాలు నిరసన తెలియజేశారు. రైతాంగం ఢిల్లీలో ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడుతుంటే, రైతు ఉద్యమంపై తీవ్రమైన నిర్బంధాలు, దాడులకు బిజెపి ప్రభుత్వం పూనుకుంటుందని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు కొల్లూరి రాజయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు మొరిగాడి చంద్రశేఖర్‌లు తెలియజేశారు. ఈ సందర్భంగా జనార్ధన్ బిక్ష పతి, రాజయ్య, చంద్రశేఖర్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపియు ఎస్ఐ జిల్లా కార్యదర్శి సుంచు దేవయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు మామిడాల సోమయ్య , ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరబోయిన రాజయ్య, సిపిఐ జిల్లా నాయకులు చిగుళ్ల లింగం, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆలేరు సబ్ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి కుమార్, అరుణోదయ నమిలి అంజిబాబు, గడ్డం మంకయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు మామిడాల బాల మల్లేష్, తమ్ముడి అంజయ్య, మూల పో షయ్య,గొట్టి పాముల శ్రీనివాస్ రాజు, తమ్ముడి రమేష్, కుర్రి మార్కండేయ, ధార యాదగిరి, వంగాల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారునికి చెరుకుసుధాకర్ నివాళులు

నవతెలంగాణ-రామన్నపేట



తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడిన తెలంగాణ ఉద్యమకారుడు, మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన గడ్డం స్వామి అనారోగ్యంతో మృతి చెందడంతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్, తెలంగాణ ఉద్యమ ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె చాంద్‌తో కలిసి గురువారం గడ్డం స్వామి భౌతికకాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి మాట్లాడారు. 2001 నుండి తెలంగాణ ఉద్యమాన్ని తన భుజాలపై ఎత్తుకొని లక్ష్మాపురం గ్రామం నుండి ఉద్యమాన్ని ముందుండి నడిపించాడన్నారు. పార్టీలకు అతీతంగా గడ్డం స్వామి కుటుంబాన్ని ఆదుకోవాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల పోరం మండల అధ్యక్షుడు నోముల శంకర్, నాయకులు మారోజు అనంత చారి, గుండ్లపల్లి బాలయ్య గండూరి నరేష్, కల్మర వెంకన్న, గడ్డం యాదగిరి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి ప్రచారరథం ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

ఈనెల 25న సాగర్ హిల్ కాలనీలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి జయప్రదం కోసం ప్రచార రథాన్ని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంగోత్ భగవాన్ నాయక్ గురువారం రంగుండ్ల గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో సంచార జాతులుగా ఉన్న గిరిజన జాతులను, సంవత్సరాల తరబడి వారి జీవితంలో చైతన్యం నింపి, స్థిర నివాసాలు, వ్యవసాయ పని పద్ధతులు, పశు సంపద పోషణ, జంతు బలి నిషేధం వంట అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడంలో సేవలాల్ కృషి ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కోర్రా శంకర్ నాయక్, గిరిజన ప్రజా సమైక్య జిల్లా అధ్యక్షులు రమావత్ సర్దార్ నాయక్ ,జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ నరేష్ నాయక్ ,మాజీ ఎంపీటీసీ జటావత్ తులసి నాయక్, కోటి నాయక్ ,అంగోత్ పాండునాయక్,రవి నాయక్ భగవాన్ నాయక్, యువసేన అధ్యక్షులు రమావత్ సర్దార్ నాయక్ తదితరులు ఉన్నారు.

ఏఎస్ఎస్సీ విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన

నవతెలంగాణ-త్రిపురారం

త్రిపురరాం మండలంలోని చెన్నైపాలెం ఉన్నత పాఠశాలలో గురువారం పదవ తరగతి ఎస్ఎస్సి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులను పెద్దదేవులపల్లి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రమావథ్ రవి నాయక్ బృందం సభ్యులు పరిశీలించారు. ఫార్మటివ్ పరీక్షలో విద్యార్థులు పొందిన మార్కులు, ప్రాజెక్టుపని, వ్రాత పని, చదవడం, స్వతహాగా విద్యార్థులురాసిన,సేకరించి రూపొందించిన వాటి వివరాలు పరిశీలించారు. మార్కులు విద్యార్థులకు సరిగా వేశారా లేదా అనే విషయాలు తెలుసుకున్నారు. పరిశీలన బృందంలో శ్రీనివాస్, సింహాద్రి, పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ, సైదయ్య, అంజమ్మ, సైదులు, మక్ల నాయక్, మాలోథ్ దశరథ్ నాయక్, శ్రీనివాస్, శ్రీదేవి, లింగయ్య, జ్యోతి, తిరుపతమ్మ, రాము, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రజెండా ముద్దుబిడ్డ కందాలరంగారెడ్డి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

ఎర్రజెండా ముద్దుబిడ్డ కందాల రంగారెడ్డి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో కందాల రంగారెడ్డి స్మారక భవనంలో గురువారం నిర్వహించిన కందాల రంగారెడ్డి 39వ వర్ధంతి సభలో ఆయన నివాళులు అర్పించి మాట్లాడారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు మాట్లాడారు. 39 ఏండ్ల క్రితం ఎర్రజెండా ముద్దుబిడ్డ కందాల రంగారెడ్డిని కాంగ్రెస్ గుండాలు హతమార్చారన్నారు. అయినా ఎక్కడ కూడా పార్టీ శ్రేణులు బెదరకుండా రంగారెడ్డి వారసత్వంతో నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పట్ల నిక్కచ్చిగా పోరాడేది సీపీఐ(ఎం) అని అన్నారు. వచ్చేది వేసవికాలం కాబట్టి ప్రజలకు నీటి ఎద్దడి సమస్య రాకుండా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికను రూపొందించాలని చెప్పారు. చౌటుప్పల్ మండలంలో పంతంగి,రెడ్డిబావి, నేలపట్ల, మందోల్లగూడెం గ్రామాలలో అమరజీవి కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్థూపానికి ఘనంగా నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు నరసింహ సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు చిరిక సంజీవరెడ్డి, రాగిరి కిష్టయ్య,బొజ్జ బాలయ్య,తడక మోహన్, గోశిక స్వామి,మండల కమిటీ సభ్యులు పల్లె మధుకృష్ణ, ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు చిన్న కొండూరు ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, కొండే శ్రీశైలం, బోయ యాదయ్య, ఉష్కాగుల శీను రెడ్డిబావి మాజీ సర్పంచ్ భీమిడి ప్రభాకర్ రెడ్డి, కందాలరవీందర్ రెడ్డి, చిరిక అలివేలు, సుక్క ముత్తమ్మరత్నం శ్రీకాంత్, ఎస్.కె మదర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి



- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు.గురువారం ఆయన కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఉదయాదిత్యభవన్‌లో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వేలెన్స్, వీడియో సర్వెలెన్స్, వీడియోవ్యూయింగ్ బృందాలు, తహసీల్దార్లు,ఎంపీడీఓలకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు అధికారులు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల మార్గదర్శకాలు, నియమావళిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. వివిధ బృందాలకు కేటాయించిన విధులు, నియమ నిబంధనలను తు.చ. తప్పక పాటిస్తూ క్షేత్రస్థాయిలో ఇబ్బందులు కలగకుండా, ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేస్తూ, ఉన్నతాధికారులకు తగిన సమాచారం అందించాలని చెప్పారు. న్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించే సమయంలో జిల్లాస్థాయి నోడల్ అధికారులను సంప్రదించాలన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో భాగంగా ఎన్నికలసంఘం సూచించిన యాప్‌లు, ఆన్లైన్ విధానంపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే తీసుకునే చర్యలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని, కోడ్ అమలులోకి రాగానే నిర్వహించే విధుల పట్ల పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. మద్యం, డబ్బు అక్రమ పంపిణీ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే పార్లమెంటు ఎన్నికలను సైతం సమర్థవంతంగా పూర్తి చేయుటకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి, విధులు, ఏర్పాట్లు, తదితర విషయాలపై జిల్లాస్థాయి ట్రైనర్స్ తరాల పరమేశ్, సోమయ్య అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అదనపుకలెక్టర్ (రెవెన్యూ) జే.శ్రీనివాస్, ఆర్డీవోలు రవి, చెన్నయ్య, దామోదర్, ఎంసీసీ నోడల్ ఆఫీసర్, జెడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు, శిక్షణ నోడల్ ఆఫీసర్ హుస్సేన్‌బాబు,తహసీల్దార్లు, ఎంపీడీఓలు, వ్యయ పరిశీలకులు పాల్గొన్నారు.

సేవాలాల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి: ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ



సేవాలాల్ మహరాజ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలో బంజారా భవనంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో సేవాలాల్ మహరాజ్ 285 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ సేవాలాల్ జయంతి రోజును సెలవుగా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిడబ్ల్యూఓ రాజ్‌కుమార్, ఆర్డీవో శ్రీరాములు, బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ నాయక్, ప్రధాన కార్యదర్శి బిక్కు నాయక్, నియోజకవర్గ అధ్యక్షుడు కేతావత్ లక్ష్మణ్ నాయక్ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, ఎంపిపిలు జానీ యాదవ్, పార్వతి జడ్పిటిసిలు బాలు నాయక్, బుజ్జి, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వెనుధర్ రెడ్డి, బంజారా సంఘం నాయకులు పాపా నాయక్, పాండు నాయక్ , నేనావత్ రాంబాబు నాయక్, లక్పతి నాయక్. నారాయణ నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, జర్పుల లక్ష్మీ తిరుపతి, నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, కుమార్, బాలకృష్ణ, నాగరాజ్ నాయక్మ నాయక్, రమ్మీ నాయక్, సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు ప్రధాన రహదారిపై నిలిచిన మురుగునీరు

- అస్తవ్యస్తంగా డ్రయినేజీ పనులు

నవతెలంగాణ-చండూర్



స్థానిక మున్సిపల్ కేంద్రంలోని అంగడిపేటరోడ్డులో ఉన్న ప్రధానరహదారి పక్కన మురుగునీరు రోడ్డుపై నెలల తరబడి నిలిచిపోయింది. దీంతో పక్కన ఉన్న రోడ్లపై వెళ్తున్న వాహనదారులకు దుర్వాసన వెదజల్లుతుంది. డ్రయినేజీ పనులు సరిగా లేకపోవడంతో ఆ మురుగునీరు పారుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో రోడ్డు విస్తరణ పనుల కోసం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.30కోట్లు మంజూరు చేసింది. ఇరువైపులా శిథిలమైన మురికికాల్వలతో పాటు అస్తవ్యస్తంగా ఉన్న రహదారిని, రెండు వరుసల రహదారిగా విస్తరించి, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి శాశ్వత ప్రా తిపాదికన అభివృద్ధి చేసేందుకు శ్రీకారం చుట్టారు. సదరు గుత్తేదారుడు పనులు ప్రారంభించి మధ్యలోనే వదిలేశాడు. దీంతో అండర్ డ్రయినేజీ నిర్మాణం కొంత మేరకే చేపట్టి వదిలేశారు. డ్రయినేజీ పూర్తి కాకపోవడంతో ఇళ్లల్లో నుంచి వచ్చే మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో దోమలు వృద్ధి చెంది పట్టణ ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. అంతేకాక ప్రయాణికుల రాకపోకలకు తీవ్రఇబ్బందులు తలెత్తుతున్నాయి. పాత మోరీ లు తొలగించి వాటి స్థానంలో కొత్తగా నిర్మాణా లు చేపట్టకపోవడంతో ఈ పరిస్థితి దాపురించింది. కొన్ని నెలలుగా అధికారులకు ఎన్నిమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేద న వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ మణికరణ్ను వివరణ కోరగా పనులను పునర్‌ప్రారంభించడానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

కృష్ణానదిలో నీటికుక్కల సందడి

నవతెలంగాణ-నాగార్జునసాగర్



అరుదుగా కనిపించే నీటి కుక్కలు గుంపులు,గుంపులుగా కృష్ణానదిలో దర్శనం ఇచ్చాయి.నీటి కుక్కలు గురువారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని వి.ఐ.పి శివాలయం పుష్కర ఘాట్ సమీపంలో దర్శనమిచ్చాయి. అరుదుగా కనిపించే ఈ జంతువులు నీటిలో ఉండే చేపలను ఆహారంగా తీసుకొని నీళ్లలోనే జీవిస్తాయి. నీళ్ల లోపల ఈదుతాయి నీళ్ల లోపల, నీళ్ల బయట కూడా జీవిస్తాయి. నీటి కుక్కల జాతి చాలా వరకు కనుమరుగైందని, కొన్ని మాత్రమే అక్కడక్కడ సంచరిస్తూ కన్పిస్తాయి. కృష్ణనదిలో కలియదిరుగుతూన నీటి కుక్కలు వీక్షకులకు కనువిందు చేస్తున్నాయి. ఇటీవలే తాజాగా నాగార్జున సాగర్ ప్రాజెక్టులో నీటి కుక్కలు దర్శనమిచ్చాయి. చేపల్ని ఆహారంగా తీసుకుని నీటికుక్కలు జీవనం సాగిస్తుంటాయి రెండేళ్ళ క్రితం ఒకసారి సాగర్ జలాల్లో నీటికుక్కలను గుర్తించారు అయితే ఆతరువాత కాలంలో అవి కనిపించకుండా పోయాయి తాజాగా సాగర్ జలాల్లో గతంలో కంటే ఎక్కువ సంఖ్యలోనే నీటి కుక్కలు జీవనం సాగిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. దీంతో వీటి సంతతి పెరుగుతున్నట్లు స్పష్టమౌతుంది అంతరించి పోతున్న అరుదైన జాతికావటంతో వీటిని సంరక్షించాలని పర్యాటకులు జంతుప్రేమికులు కోరుతున్నారు.



హాల్‌టికెట్లు ఇవ్వకుండా కళాశాలల వేధింపులు

- చర్యలు తీసుకోవాలని డీఐఈఓకి వినతి

నవతెలంగాణ-భువనగిరి

ఫీజుల పేరుతో విద్యార్థుల హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణికి వినతిపత్రం గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులను పరీక్షల సమయములో చదువుకోనివ్వకుండా ఫీజుల పేరుతో విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యంపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. నోడల్ అధికారి మాట్లాడుతూ విద్యార్థులను వేధిస్తున్న కాలేజీలపై చర్యలు తీసుకుంటామని, హాల్ టికెట్ ఇవ్వకుంటే తమ ఆఫీసులో వాళ్ళ ఇంటి పేరు చెప్తే తామే విద్యార్థులకు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసి ఇస్తామని తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. వినతిని అందజేసిన వారిలో శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్, నవీన్ చేనేత ఉన్నారు.

హైవేపై నిద్ర యమడేంజర్

నవతెలంగాణ-మోతె



నరార్యాపేట-ఖమ్మం, ఖమ్మం సూర్యాపేట హైవే పైన నిద్రపోవటడం డేంజర్ అని తెలిసిన వాహనదారులు ఆ ప్రాంతంలో మృత్యు ఘటికలు మోగిస్తున్నా మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్‌రోడ్డు గ్రామంలో ఒక టాటాఏసీ అతను బండి ఆపి నిద్ర కూపక్రమించాడు.గతంలో ఇదే ప్రదేశంలో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నుండి హైదరాబాద్ వెళ్తున్నారు.తెల్లవారుజామున గేదె అడ్డురావడంతో ఆ కారు గేదెను ఢీకొనడంతో మృతి చెందింది.ఆ వాహనంలో ఉన్న ప్రయాణికులు హైవే పైన నిలుపుకొని ముచ్చటించుకుంటున్నారు.అదే సమయంలో ఖమ్మం నుండి హైదరాబాద్‌కు వెళ్తున్న మరో కారు వచ్చి ఆ కారును ఢీ కొట్టింది.ఆ సమయంలో నిలిచిన కారు ప్రయాణికులు గాయాలపాలై ఒక ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందా రు.స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది.ఆరు నెలల కింద ఆత్మకూర్‌ఎస్ మండల కేంద్రం నుండి మునగాల మండలం రేపాలకు వెళ్లే మహిళా రైతు మృతి చెందింది. హైవేపై పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సిబ్బంది ఆ వాహనం చూసి కూడా మందలించకపోవడం ప్రమాదాలకు కారణాలవుతున్నాయన్న విమర్శలు వినవస్తున్నాయి.



మార్కెట్ కమిటీ ఎస్సీలకు రిజర్వ్ చేయాలి

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి ఎస్సీలకు రిజర్వు చేయాలని డివైజేఏసీ చైర్మెన్ న్యాయవాది ఎర్ర కృష్ణ జాంబవ్ కోరారు. గురువారం పట్టణంలో స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మార్కెట్ ఏర్పడ్డనాటి నుండి నేటి వరకు ఎస్సీలకు రిజర్వ్ కాలేదని, దీనిపై అనేక సందర్భాలల్లో అధికారులను, ప్రజాప్రతినిధులను కలిసి విన్నవించినా ఎలాంటి మార్పు జరగలేదన్నారు. దేవరకొండ నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదం తో అధికామెజారిటితో గెలుపొందిన ఎమ్మెల్య బాలు నాయక్ చోరువా తీసుకొని రిజర్వు కేటాయించే విదంగా కృషి చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో నూనె సురేష్,మద్దిమడుగు మధు, చాట్ల లింగం,కొమ్ము రాజశేఖర్,మున్నా, శేఖర్ , తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గా

చింతపల్లి: మత సామరస్యానికి ప్రతీక సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గా అని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆయన గురువారం చింతపల్లి మండలం పీకే మల్లెపల్లిలోని సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గాలో ప్రత్యేక పార్థనలు నిర్వహించి మాట్లాడారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ చైర్మన్ రమేష్ రాజా, సయ్యద్ పాషా, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, దేవరకొండ PACS చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గోపీడి కిష్టారెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు, మైనారిటీ అధ్యక్షులు చాంద్ పాషా, యస్టి సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్,కుంభం శ్రీశైలం గౌడ్, దండేకార్ ప్రసాద్, ఈరటి మల్లేష్, చింతకుంట్ల విజయ్,ఉడుత అక్రమ్ యాదవ్, కేతావత్ జగన్ నాయక్, ఆరెకంటి రాధాకృష్ణ, ఆరెకంటి మురళీ పాల్గొన్నారు.





'పది' పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి'

- 50 పరీక్ష కేంద్రాలల్లో 32895 పరీక్ష రాయనున్న విద్యార్థులు
- 'పది'లో 473 పరీక్షాకేంద్రాలు..19715 మంది విద్యార్థులు
- పరీక్షాకేంద్రాల వద్ద 144 సెక్షన్
- ఎలక్ట్రానిక్ పరికరాల నిషేధం
- అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ఈ నెల 28 నుంచి మార్చి 19వ వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలు, అలాగే మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు నిర్వహించే పదో తరగతి పరీక్షల్లో ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి జిల్లాలో 50 పరీక్షాకేంద్రాల్లో 32,895 మంది జనరల్, ఒకేషనల్ విద్యార్థులు, 10వ తరగతికి సంబంధించి 473 పరీక్షాకేంద్రాల్లో 19,715 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.అధికారులకు కేటాయించిన విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు.పరీక్షాకేంద్రాల వద్ద గట్టిపోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను, పరీక్షాకేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించాలనీ అందుకు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పరీక్షాకేంద్రాల వద్ద పరిశుభ్రతతో పాటు, తాగునీటి వసతి కల్పించాలని మున్సిపల్ కమీషనర్లు, గ్రామ పంచాయతీ అధికారులకు సూచించారు.ప్రతి పరీక్షాకేంద్రంలో అత్యవసర మందులతో ప్రథమ చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను, పరీక్ష సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు అనుకూలంగా ఉండేలా అన్ని రూట్లలో ఆర్టీసీ బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద జిరాక్స్ కేంద్రాలను మూసేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, అనుమతించరాదని ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాములునాయక్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దస్రునాయక్, జిల్లా విద్యాధికారి భిక్షపతి, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ యూసఫ్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

రైతులందరూ పీఎం కిసాన్ ఈకేవైసీ చేసుకోవాలి

- జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్‌రెడ్డి



నవతెలంగాణ-పెన్‌పహాడ్

రైతులందరూ పీఎంకిసాన్ ఈకేవైసీ చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్‌రెడ్డి అన్నారు.మండలకేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ యూనిట్‌ను గురువారం తనిఖీ చేసి మాట్లాడారు.వీడియోకాన్ఫరెన్స్ యూనిట్లను జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు నియోజకవర్గానికి ఒకటి చొప్పున ప్రభుత్వం ఏర్పాటుచేసిందన్నారు.కోదాడ నియోజకవర్గంలో కాపుగల్లు, సూర్యాపేట నియోజకవర్గంలో పెన్‌పహాడ్, తుంగతుర్తి నియోజకవర్గంలో వర్ధమానకోట, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గుడుగుంట్లపాలెం క్లస్టర్‌ల రైతువేదికలలో ఏర్పాటు చేసినట్లు కాగా శనివారం ట్రయల్‌రన్ చేస్తారని తెలిపారు.దీని ద్వారా రైతులకు నేరుగా సలహాలు, సూచనలు శాస్త్రవేత్తల నుండి ప్రభుత్వ నుండి వచ్చే లబ్ది గురించి క్లస్టర్‌పరిధిలో ఉన్న రైతులందరికీ ఈ కాన్ఫరెన్స్ యూనిట్ ఉపయోగపడుతుందని తెలిపారు.అదేవిధంగా జిల్లాపరిధిలోని పంట నమోదు కార్యక్రమం ద్వారా వరి పంట 3,81,462 ఎకరాలు పూర్తయ్యిందన్నారు.పీఎం కిసాన్ పథకం కొరకు ఆధార్ సీడింగ్ పూర్తి చేయాలని వ్యవసాయ విస్తరణ అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయఅధికారి బి.కృష్ణసందీప్, వ్యవసాయ విస్తరణ అధికారులు సంధ్య, మనోజ్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

కోదాడకు హైకోర్టు ప్రధానన్యాయమూర్తి రాక

- రేపు కోదాడ కోర్టు నూతన భవనానికి శంకుస్థాపన

నవతెలంగాణ-కోదాడరూరల్



కోదాడ కోర్టు నూతన బిల్డింగ్ శంకుస్థాపనకు సబ్‌కోర్టు, అదనపు జూనియర్ సివిల్‌జడ్జి కోర్టుల ప్రారంభోత్సవానికి హైకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే తో పాటు నలుగురు హైకోర్టు న్యాయమూర్తులు శనివారం వస్తున్నట్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబత్తిని నాగార్జున గురువారం తెలిపారు. ఈ సందర్భంగా కోదాడ బార్ అసోసియేషన్ నాయకులతో కలిసి అదనపు జూనియర్ సివిల్‌జడ్జి భవ్య శంకుస్థాపనకు, కోర్టుల ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గాలి శ్రీనివాస్‌నాయుడు, సెక్రెటరీ శరత్‌బాబు,జాయింట్ సెక్రటరీ సీతారామరాజు, పాషా, వెంకట్ ,సీనియర్,జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతశిఖరాలు అధిరోహించాలి

- సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామలత



నవతెలంగాణ-తుంగతుర్తి

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా ముందుకు సాగి గురువులకు తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని, లక్ష్యసాధనతో కష్టపడి చదివితేనే విజయం సాధించగలరని వ్యక్తిత్వ వికాసశిక్షకులు పూర్ణశశికాంత్,ప్రిన్సిపాల్ వైబీ.శ్యామలత అన్నారు.తుంగతుర్తి మండలకేంద్రంలోని సాంఘికసంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం ప్రగతి శీల తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు పోలేపాక రామచంద్రు ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఇచ్చారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంతమంది విద్యార్థుల్లో ఒక డాక్టర్ కావాలన్నా, ఒక ఇంజనీర్ కావాలన్నా,ఒక టీచర్ కావాలన్నా, ఒక లాయర్ కావాలన్నా,ఒక పోలీస్ కావాలన్నా, ప్రతిఒక్క విద్యార్థి లక్ష్యసాధనతో కష్టపడి చదివితే సాధించవచ్చన్నారు.కష్టం,ఇష్టం, ప్రతిభ కనబడితేనే విద్యార్థులకు విజయావకాశాలు దక్కుతాయన్నారు. విద్యార్థి దశ నుంచే ఉన్నతవిలువలతో కష్టపడి మంచిస్థాయికి ఎదగాలన్నారు.భవిష్యత్‌కు ఆసరాగా నిలిచి ప్రతిభావంతులుగా నిలవాలని సూచించారు.విద్యార్థులు అనుకున్నది సాధించాలంటే మనస్సును అదుపులో ఉంచి పాఠశాల స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని వాటి సాధనకు కృషిచేసి మంచి నైపుణ్యం ద్వారా లక్ష్యం సాధించి, ప్రతిభావంతులుగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో పీపీఎల్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చనర్సయ్య, జిల్లా సెక్రెటరీ కొండగడుపుల ఎల్లయ్య, వైస్‌ప్రిన్సిపాల్ స్రవంతి, బీవీ.నాయక్, హసీన, నాగలక్ష్మి, జ్యోతీ, వెంకటరమణ, అనూష, చంద్రకళ, వీరబాబు, దేవేందర్ పాల్గొన్నారు.

ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-అడవిదేవులపల్లి



మండల కేంద్రంలోని మహిషాసుర మర్దిని (కనకదుర్గ), ముత్యాలమ్మ, అంకాలమ్మ అమ్మవార్ల ప్రథమ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే అమ్మవారి దర్శనం కోసం వివిధ గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకొని అనంతరం ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వెలటూరి జగన్మోహన్ శర్మ, రాంమోహన్ శర్మ, గ్రామ పెద్దలు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు పాల్గున్నారు.

భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి: మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.గురువారం కొండమల్లేపల్లి పట్టణంలోని దూల్పేట్ ఏరియాలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మతల్లి గుడి మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఆయన ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటంలో ముత్యాలమ్మ తల్లి గుడి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్యేను ఆలయ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, ఆర్.తులసిరామ్‌నాయక్, దీప్లానాయక్, బద్రు,రమేష్,బొడ్డుపల్లి కృష్ణ, జోహార్‌లాల్,ఆలయ నిర్వాహకులు ధనిష్ట, సుశీల తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమకు అనుమతులివ్వొద్దని వినతి



నవతెలుగాణ-మఠంపల్లి

మండలంలోని పేదవీడు గ్రామరెవెన్యూపరిధిలో సర్వే నెంబర్ 540 జీకే సిమెంట్స్ ఇండస్ట్రీయల్ పార్కు కోసం ప్రయత్నం చేస్తుందని, ఆ భూమి హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని ఎమ్మార్పీఎస్ నాయకులు రెడపంగ వెంకటేశ్వర్లు గురువారం తహసీల్దార్ మంగకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు కేసు నెంబర్ 26022/2022లో ఎ 45.35 గుంటల భూమి పూర్తి విస్తీర్ణంపై స్టే ఉందన్నారు. ఈవిషయంలో కంపెనీకి అను మతులు ఇవ్వొద్దని డిమాండ చేశారు. ఆయన వెంట రెడపంగ సుధాకర్ ఉన్నారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి వినతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పాటు జరిగి దాదాపు 9 సంవత్సరాలు గడుస్తున్న గత ప్రభుత్వాలు జిల్లా కేంద్రంలో డిగ్రీ మరియు పీజీ కాలేజ్ ఏర్పాటు చేయలేకపోయారని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల లేకపోవడంతో జిల్లాలోని నిరుపేద ,మధ్య తరగతి విద్యార్థులు సుదూర ప్రాంతాలైన నల్గొండ, హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులకు గురి అవుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి భువనగిరి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ, జిల్లా నాయకులు రేఖల శ్రీకాంత్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామంలోని శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, పుష్ప దంపతులు గురువారం పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఏళ్ల నాగమణి బుచ్చిరెడ్డి దంపతులు పూర్ణ కుంభముతో ఎమ్మెల్యే వేములకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్, ఎంపీటీసీ బడుగు రమేష్, మాజీ సర్పంచ్ లు రాపోలు నిర్మల నరసింహ, అప్పం రామేశ్వరం, గంగుల వెంకట రాజారెడ్డి, పూస బాలకిషన్, జినుకల ప్రభాకర్, పిల్లల మర్రి శ్రీనివాస్, జెల్లా వెంకటేశం, పార్వతీ పరమేశ్వర దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ రాపోలు రమేష్, కాంగ్రెస్ నాయకులు సుక్క శ్రవణ్ కుమార్, సూదుల చంద్రారెడ్డి, కూనూరు రమేష్, పున్న రామ లక్ష్మయ్య, కూనూరు రాజయ్య, అప్పం గోయల్, పున్న అమరేందర్, ఎండి జమీరుద్దీన్, దాసిరెడ్డి వెంకట రమణారెడ్డి, సిల్వర్ యాదగిరి, గుంటోజు వెంకటేశం, పూజారి నాగార్జున చార్యులు, ఆలయ అర్చకులు జిల్లా అంజయ్య పాల్గొన్నారు.



నెగ్గిన అవిశ్వాసం.. చైర్మెన్ ఎన్నిక ఏకగ్రీవం

నవతెలంగాణ-వేములపల్లి

మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షునిపై గురువారం పెట్టిన అవిశ్వాసం నెగ్గడంతో కొత్త చైర్మెన్ ఎన్నిక ఏకగ్రీవమైంది. వివరాల్లోకి వెళితే ఫిబ్రవరి 2020లో జరిగిన ప్రాథమిక సహకార సంఘం ఎన్నికల్లో టిఆర్ఎస్ డైరెక్టర్ జేరిపోతుల రాములు గౌడ్‌ను నాటకీయ పరిణామాల మధ్య అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. కాగ గత నెల 25న సంఘం సభ్యులు 9 మంది అధ్యక్షునిపై అవిశ్వాసం పెట్టాలని అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై గురువారం అవిశ్వాస తీర్మాణం పెట్టగా ఏకగ్రీవంగా జడ రాములు యాదవ్‌ను ఎన్నుకున్నారు. అధ్యక్ష పదవి ఒక సంవత్సరం గడువు ఉండగా అవిశ్వాసం పెట్టి నెగ్గడంతో కొత్త అధ్యక్షుడు ఎన్నికయ్యాడు. తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.



ఆట,పాటలే పిల్లల వికాసానికి పరిష్కారం

- పిల్లలను బాగా సాకటం వేరు.. అవసరాలు తీర్చడం వేరు
- చిన్న కుటుంబాలు కూడా కారణమే
- విజయం, ఓటమిని సమపాలలో అంగీకరించాలి
- జ్ఞానం అనేది వయస్సుతో పాటు వచ్చేది
- కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలి
- హాస్టళ్లు, గురుకులాలలో సైకియాట్రిస్ట్ తో పాటు సోషల్ వర్కర్‌ను విధిగా నియమించాలి
- ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ శివరామకృష్ణ



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కోటి ఆశలతో.. కొత్త బంగారులోకం లో విహరించాల్సిన నవతరం ఆత్మహత్యల కలకలంతో నిత్యం వార్తల్లో నిలవడానికి కారణాలేంటి? విద్యార్థుల వరుస ఆత్మహత్యల విషయంలో అసలు లోపం ఎక్కడ ఉంది? నిందించాల్సింది ఎవరిని? దిద్దుబాటు చేపట్టాల్సింది ఎవరు? విద్యాసంస్థల్లో ఈ మృత్యుఘంటికలు దేనికి సంకేతం? కొద్దిరోజులుగా అందర్నీ వేధిస్తున్న ప్రశ్నలు ఇవే. అసలు ఒత్తిడిని జయించాలంటే ఏం చేయాలి.. విద్యార్థులు ఒత్తిడికి గురైనప్పుడు వారిపై తల్లిదండ్రుల బాధ్యత, ఉపాధ్యాయుల పాత్ర ఎంత..? అసలు ఒత్తిడి దరిచేరకుండా ఏం చేయాలి అనే విషయాలపై ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ శివరామకృష్ణతో నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ

మానసిక ఆందోళనలు ఏ ఏ విషయాలలో ఉంటాయి?

మానసిక ఆందోళనకు చాలా రకాల కారణాలు ఉన్నాయి. అందులో చదువు మొదటిది. ఎనిమిదవ తరగతి తర్వాత విద్యార్థులపై ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. బాగా చదవాలని(పీర్ ప్రెజర్) అందరూ నన్ను గుర్తించాలని, క్లాస్మేట్ లలో ప్రత్యేకతగా కనపడాలని అనుకుంటారు.కానీ అందరూ మనల్ని ఇష్టపడకపోవచ్చు.కో ఆపరేట్ చేయకపోవచ్చు.దీంతో ఒత్తిడికి లోనవుతారు. చిన్న కుటుంబాలు ఒక కారణమే ప్రస్తుత కాలంలో ఒకరిద్దరు పిల్లలే ఉంటున్నారు. వారిని స్పెషల్‌గా చూసుకుంటున్నారు. పిల్లలకు అనవసరమైనవి ఇస్తున్నారు. పిల్లలను బాగా సాకటం వేరు, అవసరాలు తీర్చడం వేరు. ఒక సందర్భంలో ఇవ్వలేని పరిస్థితి వచ్చినప్పుడు అప్సెట్ అవుతారు. ఒకప్పుడు బర్త్ డే కి బట్టలను ఇప్పించేవారు. ప్రస్తుతం అది ఆడంబరాలకు దారితీస్తుంది. దీంతో పిల్లలు వారికి వారే స్పెషల్‌గా ఫీలవుతున్నారు. అలా చేయనప్పుడు (రిజెక్షన్ టాలర్) చిన్న విషయానికి ఆక్రోసానికి లోనవుతారు. మరొకటి (ఫ్రస్టేషన్ టాలరైజ్) అంటే అనుకున్నది జరగకపోతే తీవ్ర అసహనానికి లోను కావటం. చదువులోను, ఫ్రెండ్స్ తో గుర్తింపు లేకపోవడం. దీంతో డిప్రెషన్ కి లోనవుతారు. ఐదవ తరగతిలో ఉన్న ఫ్రెండ్స్ 8లో ఉండకపోవచ్చు. ఇంటర్లో ఉన్నవారు ఆ తర్వాత ఉండకపోవచ్చు. జీవితంలో రిలేషన్స్ ఏవి వెంట రావు అనేది పిల్లలకు చెప్పాలి.

పిల్లలు మానసిక వేదనకు గురి కాకుండా ఏం చేయాలి?

పిల్లలు మానసిక వేదనకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత 70 శాతం తల్లిదండ్రుల పైన, 30 శాతం ఉపాధ్యాయుల పైన ఉంది. పిల్లలు ఒంటరిగా ముభావంగా ఉంటే వెంటనే గమనించివారి సమస్య ఏంటో తెలుసుకోవాలి.విద్యార్థులు డే స్కాలర్స్ అయితే ఇంటికి రాగానే తల్లిదండ్రులు వారితో కాసేపు గడపాలి. మంచి చెడు తెలుసుకోవాలి. హాస్టల్ విద్యార్థులు అయితే సెలవుల్లో ఇంటికి వచ్చినప్పుడు తల్లిదండ్రులు వారితో మాట్లాడి బాగోగులు తెలుసుకోవాలి. ప్రస్తుతం అలా ఏ కుటుంబంలో జరగడం లేదు. మనము సాధారణ మనుషులమే, సమాజంలో భాగమే అనే విషయాన్ని తెలియజేయాలి.

పిల్లల మధ్య ఈగో ఫీలింగ్ పోవాలంటే ఏం చేయాలి?

పిల్లలు ఎప్పుడూ కూడా వారికి వారే స్పెషల్ అని ఫీల్ అవ్వకుండా చూడాలి. క్రమశిక్షణతో ఓపిక, ఓర్పుగా పెంచడం, అవి వారికి జీవన విధానంలో అలవాటు చేయాలి.

కేర్ టేకర్, ఆధ్యాపకుల బాధ్యత ఎంత?

హాస్టల్లోని ఆధ్యాపకులు విద్యార్థులపై నిత్యం పర్యవేక్షణ చేస్తూ ఉండాలి. ఉపాధ్యాయుల కంటే హాస్టల్లో కేర్ టేకర్ పాత్ర చాలా కీలకమైనది. పిల్లలు ఏ విధంగా ఉంటున్నారనేది వారికే తెలిసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల వారు బాధ్యతతో మెలగాలి. హాస్టల్లోని పిల్లలకు అక్కడి ఉపాధ్యాయులు (పోస్టర్ పేరెంట్స్) దత్తత తీసుకున్న తల్లిదండ్రులు అవుతారు. పిల్లలు ఎలా ఉన్నది గమనించాలి. ఇంపార్టెంట్, నాన్ ఇంపార్టెంట్ అనే విషయాలను చెప్పాలి. పిల్లలు డల్ గా ఉంటే వారితో మాట్లాడి ధైర్యం చెప్పాలి.

విద్యార్థులు సమస్యలను చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నప్పుడు ఏం చేయాలి?

హాస్టల్లో ఒక కంప్లైంట్ బాక్స్ ను ఏర్పాటు చేయాలి. విద్యార్థులు వారి సమస్యలను ఎవరికి చెప్పుకోలేక తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతారు.కొంచెం ధైర్యం చేసి చెబుదామంటే కంప్లైంట్ చేశారని ఇబ్బంది పెడతారేమో నని భయపడి చెప్పకపోవడం. దీంతో తీవ్ర మానసిక ఒత్తిడి ఏర్పడుతుంది. హాస్టళ్లలో ఒక కంప్లైంట్ బాక్స్ ను ఏర్పాటు చేయాలి. ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితులలో విద్యార్థులు తనకున్న సమస్యను లేక రూపంలో రాసి అందులో వేస్తారు. అధ్యాపకులు ఎప్పటికప్పుడు వాటిని చూసి పరిష్కరిస్తూ ఉంటే సమస్య తీరిపోతుంది.

హాస్టల్ విద్యార్థుల మానసిక సమస్యలు దూరం కావాలంటే ఇంకా ఏం చేస్తే బాగుంటుంది?

ప్రతి వంద మంది విద్యార్థుల్లో నాలుగు నుండి ఐదు మంది విద్యార్థులు వివిధ కారణాలతో మానసిక ఒత్తిడికి లోనవుతునే ఉంటారు. సైకియాట్రిస్టుతో ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు. ప్రతి 300 నుండి 400 మంది విద్యార్థులు ఉన్న హాస్టళ్ల లో ఒక (సైకియాట్రిస్ట్) మానసిక వైద్య నిపుణున్ని నియమించాలి. విద్యార్థులు ఏ విషయాల పైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు అన్నది గమనించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు అవసరమైతే మందుల ద్వారా కూడా ఒత్తిడిని దూరం చేసే అవకాశం ఉంటుంది.

చదువుపై ఒత్తిడి తగ్గాలంటే ఏం చేయాలి?

ప్రతిరోజు విద్యార్థికి గంటన్నర సేపు రిలాక్సేషన్ కు వదిలేయాలి. దీంతో విద్యార్థి ఒత్తిడికి దూరంగా ఉండటమే కాకుండా మరికొంత సేపు చదివే అవకాశం కూడా ఉంటుంది.

హాస్టల్‌లో పిల్లలు ఉండనన్నప్పుడు ఏం చేయాలి?

కొంతమందికి పిల్లలను చదివించే స్థోమత ఉండదు.అలాంటప్పుడు వారు వారి పిల్లలకు ముందుగానే చెప్పాలి. అప్పటికి కూడా పిల్లలు విననట్లయితే వదిలేసేయాలి. ఐఐటీలలో చదివిన వారే గొప్పవారు అవుతారనే భావన తల్లిదండ్రులలో ఉంది. దాన్ని తీసివేయాలి. ఐఐటి చేసిన వాళ్లలోనూ జాబ్ లేకుండా ఖాళీగా ఉన్న వాళ్ళు ఉన్నారు. ఏడవ తరగతి పూర్తయ్యేవరకు తల్లిదండ్రులు తమ పిల్లలను తమ వద్ద పెట్టుకోవడం అన్ని రకాల శ్రేయస్కరం.

తల్లిదండ్రులు పిల్లలతో ఇంకా ఎలా ఉండవచ్చు?

జ్ఞానం అనేది వయస్సుతో పాటు వచ్చేది. అది తల్లిదండ్రులలో ఉంటుంది. దానిని పిల్లలకు పంచాలి.వారి వారి వయసులకు తగ్గట్టు ఆయా వయస్సుకు సంబంధించిన విషయాలను పిల్లలకు చెప్పాలి. జ్ఞానం అనేది జీవితం నేర్పిస్తుంది. చదువు జ్ఞానం వేరు, సమాజ జ్ఞానం వేరు. ఈ రెండు విషయాలను పిల్లలకు తల్లిదండ్రులు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆటలు అంటున్నారు ఆటల పాత్ర ఎంత? అది పరిష్కారం ఎలా?

ఈ సమస్యలన్నింటికీ మూల కారణం ఆటలు లేకపోవడమే. ఆటలు మనిషికి చాలా నేర్పిస్తాయి. శారీరక ధృఢత్వాన్ని, మానసిక వికాసాన్ని కలిగిస్తాయి. ప్రస్తుతం ఆటలు ఆడిపించే స్కూలు ఎక్కడ లేవు. ఆటల కోసం పంపించే తల్లిదండ్రులు లేరు. ఓటమి, గెలుపు అనేది కేవలం ప్రయాణం మాత్రమే అనేది ఆటలు నేర్పిస్తాయి. ఆటలు ఉద్వేగంతో ఆడటం లేదు. గతంలో ఒక పాఠశాలలోని విద్యార్థులకు మరొక పాఠశాలలోని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించేవారు.ఇప్పుడు అవి లేవు. ఆటలు ఓటమిని ఎలా తీసుకోవాలో నేర్పిస్తాయి.

పరీక్షల కాలం కదా విద్యార్థులకు మీరు ఇచ్చే సూచన?

ఉదయం లేవగానే హడావిడిగా పుస్తకం పట్టుకోవద్దు. బ్రష్ చేసి స్నానం చేశాకే రిలాక్స్‌గా చదవడానికి కూర్చోవాలి.కొంతమంది విద్యార్థులు టిఫిన్ చేసేటప్పుడు, మధ్యాహ్నం లంచ్ టైం లోను, సాయంకాలం స్నాక్స్ టైంలో, రాత్రి భోజనం చేసే సమయంలో హడావిడిగా చదివేస్తూ ఉంటారు. అది కరెక్ట్ పద్ధతి కాదు. అలా చేయడం వల్ల మెదడుపై ఒత్తిడి పెరిగి అలసటకు లోనవుతారు. చదువుపై శ్రద్ధ తగ్గుతుంది. అలా కాకుండా మధ్యలో రిలాక్స్ అవుతూనే చదువుతూ ఉండాలి. ఎదుగుతున్న పిల్లలకు కాలానికి అనుగుణంగా ఆటపాటలతో పాటు స్వయంగా (క్రియేటివిటీ) సృజనాత్మకత ఉండే విధంగా పిల్లల అభిరుచి మేరకు ఎంచుకున్న రంగంలో విజయం సాధించే విధంగా తల్లిదండ్రులతో పాటు తోబుట్టువుల ప్రోత్సాహం అనేది తప్పనిసరిగా ఉంటే ఆ పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి మార్గం సరళంగా చేసినట్లు అవుతుంది.

త్వరలో మార్కెట్ కమిటీ పాలకవర్గాలను నియమిస్తాం

- త్వరలో మార్కెట్ కమిటీ పాలకవర్గాలను నియమిస్తాం
- రూ.14కోట్లతో రోడ్ల నిర్మాణం
- ఎమ్మెల్యే మందులసామేలు



నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తినియోజకవర్గంలోని నాలుగు మార్కెట్‌కమిటీలకు త్వరలోనే పాలకవర్గాన్ని నియమించేందుకు కృషి చేస్తానని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు.గురువారం తిరుమలగిరి మున్సిపల్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.నియోజకవర్గంలోని తిరుమలగిరి, తుంగతుర్తి, మోత్కూరు, శాలిగౌరారం మార్కెట్ కమిటీలకు ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేసినందున త్వరలోనే జిల్లామంత్రులతో చర్చించి పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి అందరి నిర్ణయం మేరకే పాలకవర్గాన్ని ఎంపిక చేస్తామని తెలిపారు.ఇందులో ఎవరు కూడా అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు.పదవిని ఆశించడం సహజమేనని కానీ పార్టీ నిబంధన ప్రకారమే ఎంపిక చేస్తామని పేర్కొన్నారు.తుంగతుర్తి నియోజకవర్గంలో సుమారు 14 కోట్ల రూపాయల వ్యయంతో ఈజీఎస్ కింద గ్రామీణ ప్రాంతాల్లో సీసీరోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయని తెలిపారు.ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం కోసం కేటాయిస్తామన్నారు.ఎస్‌టీఎఫ్ పథకం కింద 41 కిలోమీటర్ల మేరకు రోడ్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపామని చెప్పారు. అలాగే మండలంలోని 14 గిరిజన తండాలకు రోడ్డు మంజూరు చేయగా ఇప్పటికే మర్రికుంట, కోక్యాతండా రోడ్డు నిర్మాణం పనులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు.జలాలపురం గ్రామం నుండి శివాలయం వరకు గుడిబండ తండా వరకు రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేయనున్నామనిచెప్పారు. అదేవిధంగా దేవాదుల ద్వారా తిరుమలగిరి మండలంలోని తొండ, మాలిపురం, తాటిపాముల, నందపురం, అనంతారం, తిరుమలగిరి గ్రామాలకు నీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. నియోజకవర్గం లోని పలు వాగుల నుండి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం అధికారుల అనుమతితో ఇసుకను తరలించాలన్నారు.ఒకవేళ ప్రభుత్వం ఇసుక రీచులను ఏర్పాటు చేసి తరలిస్తే తమకు అభ్యంతరం లేదన్నారు. దీంతో ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని అని చెప్పారు. అలాగే తాటిపాములతో పాటు అమ్మనబోలు ,మోత్కూరు ప్రాంతాల్లో బిక్కేరు వాగుపైన నూతనంగా బిడ్జిలను నిర్మించేందుకు ప్రతిపాదన పంపామని తెలిపారు.అలాగే రాష్ట్ర నీటిపారుల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డితో తిరుమలగిరి మండలంలో పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపన చేయించనున్నామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అని చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరేష్, డీసీసీఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్,ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, జనార్ధన్, మూల రవీందర్‌రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ మీడియా ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య, పాశం యాదవరెడ్డి, బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.